తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం








సంపుటి :03, సంచిక :34 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, మంగళవారం జులై 29, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur


## విలువల రాజకీయాలకు ఆద్యుడు

# జైపాల్ రెడ్డి

తెలంగాణ సాధనలో ఆయన పాత్ర అసామాన్యం

వర్ధంతి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళి

నివాళి అర్పించిన మంత్రులు, పలువురు నేతలు





**హైదరాబాద్,జూలై28(తెలుగు - వెలుగు):** తెలంగాణ ముద్దుబిడ్డ, విలువల విఖ్యాతకుడు ఎస్ జైపాల్ రెడ్డి అని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం నెక్లెస్ రోడ్ స్మృతి స్థలంలో ఎస్ జైపాల్ రెడ్డి ఆరవ వర్ధంతి సందర్భంగా ఆయన మెమోరియల్ వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జైపాల్ రెడ్డి పాత్ర ఎనలేనిదని అలాగే అభివృద్ధే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా గణనీయమైన సేవలందించారని, ముఖ్యంగా యువతరానికి ఆయన ఆదర్శమని మిగతాది 2లో...



## రాష్ట్రంలో మీనాక్షి పాదయాత్రలు

కార్యకర్తలతో కలసి సమావేశాలు

జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు పర్యటనలు

**హైదరాబాద్,28(తెలుగు - వెలుగు):**తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తన నియోజకవర్గ మిగతాది 2లో...




2లో

## ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌గా దివ్య

- అభినందించిన సిఎం రేవంత్ రెడ్డి

## తెలంగాణకు కొత్తగా నలుగురు జడ్జిలు



2లో

## గద్వాల పత్తి రైతులకు 700 కోట్ల బకాయిలు

వెంటనే చెల్లించాలని విత్తన కంపెనీలకు ఆదేశం

నెలలుగా బకాయిల చెల్లింపులో ఆలసోయంపై ఆగ్రహం

మంత్రి జూపల్లితో కలసి సచివాయంలో తుమ్మల సమీక్ష



**హైదరాబాద్,28(తెలుగు - వెలుగు):**జోగులంబ గద్వాల జిల్లా పత్తి రైతులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను నెలలోగా చెల్లించాలని సీడ్స్ కంపెనీలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు. అన్ని కంపెనీలు కలిపి సుమారు రూ.700 కోట్లు- రైతులకు బకాయిలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రైతులు, వారిపై ఆధారపడిన రైతుకూలీలు ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, వారికి చెల్లించాలని బకాయిలను వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గద్వాల జిల్లా రైతులు సుమారు 50వేల ఎకరాల్లో పత్తి విత్తనాలను సాగు చేశారని, నెలల గడిచినా ఇప్పటి వరకు వారికి మిగతాది 2లో...

## ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనం

మన సైనిక సత్తాను ప్రపంచమంతా గుర్తించింది

ఉగ్రదాడికి ప్రతీకారంగానే ఉగ్రమూకలపై దాడి

పాక్ దాడిని ప్రతిదాడితో ఘోరంగా దెబ్బతీసాం

మన సైన్యం నిర్వహించిన పాత్ర అమోఘం

లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ, జూలై28(తెలుగు - వెలుగు):** ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారం ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు. పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకంగా మిగతాది 2లో...

## సిగాచీ మృతుల కుటుంబాలకు అందని సాయం

కోటి పరిహారం ప్రకటించినా బాధితులకు దక్కలేదు

కుటుంబాలతో కలసి కలెక్టరేట్‌కు హరీశ్‌రావు నిరసన




**సంగారెడ్డి,28(తెలుగు - వెలుగు):** సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం మిగతాది 2లో...

## మోడీ కాదు... రాహుల్ కన్వర్టెడ్


కులగణన అంతా తప్పుల తడక

రాబోయే ఎన్నికల్లో బిసిలకు పెద్దపీట వేస్తాం

మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్



**హైదరాబాద్,28(తెలుగు - వెలుగు):** మోడీని న్వర్టె డ్ బీసీ అని సిఎం రేవంత్ విమర్శలు చేయ డంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ కన్వర్ట్ అయ్యారు.. మోడీ కాదు అని ఆయన విమర్శించారు. కేసీఆర్ గతంలో ఎంబీసీ చైర్మన్ పెట్టి రూ.1000 కోట్లు- కేటాయిస్తామన్నారు.. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, కేసీఆర్.. సమగ్ర కుల సర్వే చేశాడు.. కానీ నివేదిక బయటపెట్టలేదన్నారు. తెలంగాణలో బీసీలు 52 శాతానికి పైగా ఉన్నారని, కులగణన కొన్ని మండలాల్లో జరగనే లేదు.. ఎలా పూర్తిచేశారన్నారు. నిజంగానే రాష్ట్ర ప్రభుత్వం చేస్తే నిజాలు ఎందుకు బయపెట్టడంలేదని, అందుకే కేంద్ర ప్రభుత్వం జన గణనతో పాటు- కుల గణన కూడా చేపట్టనుందన్నారు. అందులో వాస్తవాలు చెప్పి దాని ప్రకారం సంక్షేమ పథకాలు ఇంప్లిమెంట్ చేస్తామని, రాజ్యాంగం మారుస్తారని, ఎస్సీలకు రిజర్వేషన్లు ఎత్తేస్తారని అమిత్ షా మాట్లాడినట్లు- కాంగ్రెస్ సృష్టించిందన్నారు రాంచందర్ రావు. ఈ కేసు సీఎంపైనే ఉందని, రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఇచ్చినా ఇవ్వకున్నా.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట మిగతాది 2లో...



## పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

గతేడాది పోలిస్తే పెరిగిన వినియోగం

సరఫరాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్

**హైదరాబాద్,జూలై28(తెలుగు - వెలుగు):** గతేడాదితో పోల్చుకుంటే ఈ వర్షాకాలంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతున్నదని, రానున్న రోజుల్లో మరింతగా పెరిగే అవకాశమున్నందున విద్యుత్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ మిగతాది 2లో...

## ఆత్మహత్యకు పాల్పడబోయిన యువకుడు

మాటల్లో పెట్టి కాపడిన హైడ్రా సిబ్బంది

అభినందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్,28(తెలుగు - వెలుగు):** దుర్గంచెరువులో దూకి ఆత్మహత్యకు యత్నించిన యువకుడిని చాకచక్యంగా కాపాడిన హైడ్రా డీఆర్ఎఫ్ సిబ్బంది తిరుపతియాదవ్, సంతోష్‌చారి, మహ్మద్ ఇమ్రాన్‌లను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అభినందించారు. ఈ నెల 25న రామిరెడ్డి అనే యువకుడు దుర్గం చెరువు తీగల వంతెన మిగతాది 2లో...

# రాష్ట్రంలో మీనాక్షి పాదయాత్రలు

(మొదటి పేజీ తరువాయి)

పర్యటనలో భాగంగా పాదయాత్రలను ప్రారంభించబోతున్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు వివిధ నియోజకవర్గాల్లో పాదయాత్రలు, శ్రమదానం కార్యక్రమాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించనున్నట్లు- పార్టీ వర్గాలు వెల్లడించాయి.పాదయాత్రల షెడ్యూల్ ప్రకారం, జూలై 31న పరిగి పట్టణంలో సాయంత్రం పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ పాదయాత్ర అనంతరం పరిగిలో రాత్రి బస చేయనున్నారు. ఆగస్టు 1న ఉదయం శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం ఆందోల్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తారు.ఆగస్టు 2న శ్రమదానం కార్యక్రమంతోపాటు- కార్యకర్తల సమావేశం ఉంటుంది. సాయంత్రం 5 గంటలకు ఆర్మూరు లో పాదయాత్ర చేపడతారు. ఆగస్టు 3న ఉదయం శ్రమదానం నిర్వహించి, అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఖానాపూర్ లో పాదయాత్ర ఉంటు-ంది.ఆగస్టు 4న ఉదయం శ్రమదానం అనంతరం కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం చొప్పదండి లో పాదయాత్ర చేసి రాత్రి బస చేస్తారు. ఆగస్టు 5న ఉదయం శ్రమదానం అనంతరం సమావేశం నిర్వహించి, సాయంత్రం వర్ధన్నపేట లో పాదయాత్ర చేపడతారు. చివరిగా ఆగస్టు 6న శ్రమదానం, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పాదయాత్రలను ముగిస్తారు.

# ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌గా దివ్య

**• అభినందించిన సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,జూలై28(తెలుగు - వెలుగు):** ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌గా అవతరించిన దివ్య దేశ్‌ముఖ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సిఎం రేవంత్ పోస్టు పెట్టారు. దివ్య దేశ్‌ముఖ్ తోటి భారతీయ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపితో తలపడి ప్రతిష్టాత్మక -టైటిల్‌ను సాధించడం చాలా గొప్ప విషయమని, ఇద్దరూ కలిసి దేశం గర్వపడేలా చేశారని ఆయన కొనియాడారు. సెమీ-ఫైనల్స్‌లో ప్రపంచ స్థాయి ప్రత్యర్థులను ఓడించి, మన సత్తా ఏంటో చూపించారని ఆయన ప్రశంసించారు. సరైన అవకాశాలు లభించినప్పుడు మహిళలు ఎంత ఎత్తుకు ఎదగగలరో నిరూపించారని ఆయన తెలిపారు. మీ ప్రయాణం ఎంతో మందిలో స్ఫూర్తి నింపుతుందని, దివ్య దేశ్‌ముఖ్ , కోనేరు హంపిలు ఇద్దరూ రాబోయే రోజుల్లో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. కాగా, ఫైనల్స్‌లో వీరిద్దరి మధ్య జరిగిన తొలి ర్యాపిడ్ -టై బ్రేకర్ డ్రాగా ముగియగా రెండో గేమ్‌లో మొత్తం 75 ఎత్తుల్లో దివ్య విజయం సాధించారు. 2025 ఫిడే మహిళల ప్రపంచ కప్ ఫైనల్స్‌కు చేరిన తొలి క్రీడాకారిణిగా ఆమె నిలిచిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే టోర్నీలో విజేతగా ఆవిర్భవించడం విశేషం.

# తెలంగాణకు కొత్తగా నలుగురు జడ్జిలు




**హైదరాబాద్,జూలై28(తెలుగు - వెలుగు):** తెలంగాణ హైకోర్టుకు మరో నలుగురు కొత్త జడ్జిలు రానున్నారు. దేశవ్యాప్తంగా పలు హైకోర్టులకు సోమవారం 19మంది జడ్జీలు, అదనపు జడ్జీలు నియమితులయ్యారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కోలీజియం సిఫారసులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. వీరి నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో న్యాయ మంత్రిత్వ శాఖ ప్రకటన విడుదల చేసింది. కాగా, 19 మందిలో తెలంగాణ హైకోర్టుకు నలుగురు జడ్జీలను నియమించారు. గాడి ప్రవీణ్‌కుమార్, చలపతిరావు, వాకిటి రామకృష్ణారెడ్డి, గౌస్ మీరా మొహుద్దీన్ లు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణం చేయనున్నారు. తెలంగాణతోపాటు- మధ్యప్రదేశ్ హైకోర్టుకు ఏడుగురు జడ్జీలు, నలుగురు అదనపు జడ్జీలు.. ఇక, అస్సాం హైకోర్టుకు నలుగురు జడ్జీలను నియమితులయ్యారు.

# గద్వాల పత్తి రైతులకు 700 కోట్ల బకాయిలు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధిత కంపెనీలు చెల్లింపులు చేయలేదని స్థానిక ఎంఎల్ఏ కృష్ణమోహన్‌రెడ్డి ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలిగినా సహించేది లేదని మంత్రి స్పష్టం చేశారు.గద్వాల జిల్లా రైతాంగం పత్తి విత్తనాల ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, దేశానికి తలమానికమని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. విత్తన ఉత్పత్తి చేసి కంపెనీలకు అందిస్తే ఆయా కంపెనీలు రైతులకు ఇప్పటి వరకు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా ఆయా కంపెనీలు తక్షణమే స్పందించి నెలరోజుల్లోగా ఉన్న బకాయిలను రైతులకు చెల్లించి వారిని ఆదుకోవాలని కంపెనీల ప్రతినిధులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా లాంటి కార్యక్రమాలతో రాష్ట్ర రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. వేల కోట్ల రూపాయలు రైతులకు ఇచ్చి ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకుంటు-ందన్నారు. రైతులకు లాభం, సౌకర్యం, సంక్షేమం మా ప్రాధాన్యమని మంత్రి అన్నారు. రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎంఎల్ఏ కృష్ణమోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తన అభివృద్ధి స్థంస్థ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ గోపిలు పలు సీడ్ కంపెనీ ప్రతినిధులతో సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర సీడ్స్ మెన్ అసోసియేషన్ ప్రతినిధులు రామకృష్ణ, ప్రవీణ్, వివిధ కంపెనీల ప్రతినిధులు, రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

# మోడీ కాదు...రాహుల్ కన్వర్టెడ్

(మొదటి పేజీ తరువాయి)



వేస్తామని, 42 శాతం పక్కాగా ఓన్లీ బీసీలకే ఇస్తామన్నారు. కాంగ్రెస్ చెబుతున్నట్లుగా వాటిలో కూడా 10 శాతం ముస్లింలకు ఇవ్వబోమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, బీసీలకు లబ్ధి చేకూర్చేలా కేంద్రం ముందుకు వెళ్తుంటే తమకు నష్టమని భావించి కాంగ్రెస్ దుష్ప్రచారాలకు దిగుతోందని ఆయన మండిపడ్డారు. ఎలక్షన్స్ ముందు సీఎం రేవంత్ ఇచ్చిన స్టేట్ మెంట్లు బయటపెడతాం.. ఆయన ఏం మాట్లాడాడో బయటపెడతామని ఆయన వ్యాఖ్యానించారు.బీసీల సంక్షేమంపై కాంగ్రెస్ చేసేదంతా యాక్టింగే అని, వచ్చేనెల 2వ తేదీన ధర్నా చౌక్ వద్ద బీసీ రిజర్వేషన్లపై మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. బీసీల సంక్షేమం గురించి ఆలోచించే పార్టీ బీజేపీ మాత్రమే అని, కాంగ్రెస్ కేవలం ఓట్ల కోసమే ఆలోచిస్తుంది.. కానీ బీజేపీ ప్రజా సంక్షేమం గురించి ఆలోచిస్తుందన్నారు రాంచందర్ రావు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడంలో బీసీల పాత్ర కీలకం.. వారికి అంతేస్థాయిలో ప్రయారిటీ- ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

# విలువల రాజకీయాలకు ఆద్యుడు జైపాల్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. విద్యార్థిదశ నుండి ఒక లీడర్‌గా, కేంద్ర మంత్రిగా అందించిన మహనీయ సేవలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. అజాతశత్రువు కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి అని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. స్మృతి స్థల్ లో పుష్ప గుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర మంత్రి, ఎంపీ, రాజ్యసభ సభ్యులుగా ఎన్నో సేవలు అందించారని హైదరాబాద్ మెట్రో, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి ఎంతో కృషి చేశారని అలాగే కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణలో వివిధ అభివృద్ధి పనులకు పదివేల కోట్ల రూపాయలు అలాగే నల్గొండ జిల్లాకు 400 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు. విశిష్ట సేవలు అందించిన వ్యక్తిగా జైపాల్ రెడ్డి ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారతరత్న అందించాలని అన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ జైపాల్ రెడ్డి ప్రజా సేవకు నిలువెత్తు సాక్ష్యం అని, తెలంగాణ రాష్ట్ర అవతరణలో ఆయన పాత్ర కీలకమని అన్నారు. స్టూడెంట్ లీడర్ గా, కేంద్ర మంత్రిగా అటు దేశానికి ఇటు తెలంగాణకు ఎన్నో విలువైన సేవలు అందించారని విలువలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చే వారని, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకోవటం ఆయన గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. రాజకీయాల్లో మచ్చలేని మనిషిగా ఎదిగారని నేటి తరం ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. స్వర్గీయ జైపాల్ రెడ్డి కుటుంబాన్ని శాసనసభ స్పీకర్, శాసనమండలి చైర్మన్, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు పరామర్శించారు.స్మృతి స్థల్ లో మాజీ కేంద్రమంత్రి కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి ఘాట్ నందు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు కేశవ రావు, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, మాజీ మంత్రులు సంబాని చంద్రశేఖర్, మాజీ ఎంపీలు హనుమంతరావు, రవీంద్ర నాయక్, మధు యాష్కీ గౌడ్ ఎమ్మార్పీ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, స్వర్గీయ జయపాల్ రెడ్డి కుటు-ంబ సభ్యులు, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు, పుర ప్రముఖులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వర్ధంతి సందర్భంగా ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. జైపాల్ రెడ్డి మెమోరియల్ వద్ద శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, ఇతర ప్రముఖులు నివాళులు అర్పించారు. జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను నేతలు పరామర్శించారు.

# ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)

దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టు-బెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్వం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టు-బెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు.మే 10వ తేదీన సుమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు-, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్-400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు. పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకు పడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. రాజ్‌నాథ్ ప్రసంగిస్తున్న సేపు అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. పహల్గాంలో ఉగ్రదాడి హేయమైన చర్య అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మతం పేరు అడిగి మరీ పర్యాటకులను కాల్చి చంపారన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత సైనికులు చాలా జాగ్రత్తలు తీసుకున్నారని, పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు జరిపారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని గట్టిగా చెబుతున్నాం. ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్న చిన్న విషయాలు పట్టించుకో కూడదు. 40 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నా.. ఇలాంటి ప్రశ్నలు ఎప్పుడూ వినలేదు. ఇలాంటి విషయాల్లో ఆచితూచి, ఆలోచించి ప్రశ్నలు అడగాలన్నారు. 1962లో చైనాతో యుద్ధం జరిగినప్పుడు విపక్షాలు ఎలాంటి ప్రశ్నలు వేశాయో తెలుసుకోవాలి. ఆనాడు విపక్షాలు భారత భూభాగం, మన సైనికుల పరిస్థితి గురించి ప్రశ్నించాయి. మన సైనికుల చర్యను వాజ్‌పేయి ప్రశంసించారు. 1999లో శాంతియుత పరిస్థితిని కోరుతూ వాజ్‌పేయి లాహోర్ యాత్ర చేపట్టారు. పాకిస్థాన్‌తో భారత్ స్నేహం కోరుకుంటోందని ఆనాడు వాజ్‌పేయి చెప్పారు. స్నేహ హస్తం చాచడమే భారత్ గొప్పతనం. ఆనాడు వాజ్‌పేయి తీవ్ర నిర్ణయం తీసుకుంటే పాక్ మర్నాడు సూర్యోదయం చూసేది కాదు. శాంతి కోరడం భారత్ రక్తంలోనే ఉంది. యుద్ధాలు కోరుకోం. ప్రతి విషయాన్ని మానవత్వ కోణంలో ఆలోచిస్తాం. తుపాకులు పేలితే ఎవరూ మిగలరని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ అధికారులు పాల్గొన్నారు. దీనిని బట్టి వారిని ఆ దేశం ఎలా పెంచి పోషిస్తుందో స్పష్టంగా తెలుస్తోంది.మనం ఎవరిపైనా దాడి చేయలేదు. పాకిస్థాన్ చరిత్ర, అక్కడి ఉగ్రవాదం గురించి తెలుసుకొని మాట్లాడాలి. మనిషి.. నీతి, నిజాయతీతో బతకాలని తులసీదాస్ దోహాలో చెప్పారు. భారత స్నేహహస్తాన్ని పాక్ అందుకోలేకపోయింది. మనదేశ ప్రజలను చంపుతుంటే సైన్యం చూస్తూ ఊరుకోదు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం.. ఆ దేశానికే ఇబ్బందిగా మారుతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

# సిగాచీ మృతుల కుటుంబాలకు అందని సాయం

(మొదటి పేజీ తరువాయి)

చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సిగాచీ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇప్పిస్తామని సీఎం చెప్పారు. రోజులు గడుస్తున్నా.. ఎవరూ పట్టించు కోవడం లేదు. పరిహారం అందలేదని బాధిత కుటు-ంబసభ్యులు ఆందోళనలో ఉన్నారు. ఎప్పుడు పరిహారం ఇస్తారని నిలదీస్తున్నారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారు. కొన్ని కుటు-ంబాలకు రూ.లక్ష పరిహారమే అందింది. మృతులు, క్షతగాత్రుల వివరాలు ఇంకా అధికారికంగా ప్రకటించ లేదు. ఎంత మందికి పరిహారం ఇచ్చారో అధికారికంగా చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిగాచీ పరిశ్రమలో పేలుళ్లు సంభవించి 54 మంది మరణించారని, ఈ దుర్ఘటన జరిగి నెలరోజు లైనా బాధిత కుటుంబాలకు పరిహారం అందలేదని హరీశ్ రావు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం బాధిత కుటుంబాలతో కలిసి ఆయన సంగారెడ్డి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్కడ అడిషనల్ కలెక్టర్‌ను కలిసి.. బాధిత కుటు-ంబాలకు మృతదేహాలను అందించడంలో, పరిహారం అందించడంలో ప్రభుత్వ వైఫల్యంపై నిలదీశారు. ఆ తర్వాత హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 'సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది. బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెలమాసికాలు చేసుకుంటు-న్నారు. చనిపోయినవారి పేర్లు, ఎవరెవరికి ఎంత ఇచ్చారు, క్షతగాత్రులకు ఎంత ఇచ్చారు అనేది ఈ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతున్నది..? ఇప్పటివరకు నష్టపరిహారం వివరాలు వెల్లడించకుండా ఎందుకు గోప్యంగా ఉంచారో సమాధానం చెప్పాలన్నారు.అసలు ఈ సిగాచీ ప్రమాదం ఎలా జరిగిందో ఎందుకు బయట పెట్టడంలేదన్నారు. అందరికీ డెత్ సర్టిఫికెట్, పంచనామా కాపీ, ఎఫ్ఐఆర్ కాపీలు ఒక ఫోల్డర్‌లో పెట్టి కుటుంబ సభ్యులకు ఇవ్వాలన్నారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతున్న వారికైనా మంచి వైద్యం అందించాలన్నారు. ఎస్ఎల్బీసీ ఘటన జరిగితే సమన్వయం చేయలేదు. సొరంగం భవిష్యత్తు ప్రశ్నార్థకం అయ్యింది. ఎస్ఎల్బీసీలో ఆరు శవాలు, సిగాచిలో 8 మంది శవాలు మొత్తం 14 శవాలు ఏమయ్యాయి..? మిస్సింగ్ అని ఎలా తప్పించు కుంటారు..? బాధితుల గోస వినపడటం లేదా..? సీఎం ఇలాంటి విషయంలో బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదు. ఇప్పటి-కై-నా కళ్ళు తెరువాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే బీఆర్ఎస్ తరపున పోరాటం తీవ్రతరం చేస్తాం అని హరీశ్‌రావు హెచ్చరించారు.

# పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ అధికారులతో చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీతో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మిట్టల్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి విద్యుత్ శాఖకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, విద్యుత్ సరఫరాపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో పారిశ్రామిక, వాణిజ్య రంగాలతో పాటు గృహ రంగంలో కూడా భారీ వినియోగం నమోదవుతుంది. దీనికి తోడు, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందుబాటులో ఉండటంతో లక్షలాది మోటర్లు నిరంతరం నడుస్తున్నాయి. ఫలితంగా వర్షాల సీజన్‌లో కూడా భారీగా డిమాండ్ నమోదవుతున్నది. గతేడాదిజులై 31 న 13541 మెగావాట్లుగా నమోదయిన గరిష్ట డిమాండ్ ఈ ఏడాది జులై 16న 14.05 శాతం పెరుగుదలతో 15443 మెగావాట్లు-గా నమోదయ్యిందన్నారు. పుష్కలంగా వర్షాలు పడుతుండటంతో నీటి లభ్యత బాగా పెరిగింది. వరి నాట్లు జోరందుకోవడంతో రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగే అవకాశముంది. ఈ నేపథ్యంలో సీఎండీ స్థాయి నుండి కింది స్థాయి సిబ్బంది వరకు అప్రమత్తంగా వుంటూ ఎలాంటి అవాంతరాలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా ఈ వర్షాల సీజన్ లో అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా వుంటూ, వర్షాలు కురిసేటప్పుడు తప్పనిసరిగా తమ కార్యాలయాల్లో అందుబాటులో వుంటూ సరఫరా పర్యవేక్షించాలని నవీన్ మిట్టల్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డైరెక్టర్లు డా. నర్సింహులు, చక్రపాణి, కృష్ణా రెడ్డి, చీఫ్ ఇంజినీర్లు, సూపెరింటెండింగ్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

# ఆత్మహత్యకు పాల్పడబోయిన యువకుడు

(మొదటి పేజీ తరువాయి)

అంచున నిలబడి చెరువులోకి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించగా.. అక్కడే విధుల్లో ఉన్న డీఆర్ఎఫ్ సిబ్బంది కాపాడింది. రామిరెడ్డిని మాటల్లోపెట్టి.., దృష్టి మరల్చి.. క్షణాల్లో కాపాడిన తిరుపతి యాదవ్‌ను కమిషనర్ అభినందించారు. అక్కడే విధుల్లో ఉండి.. యువకుడిని కాపాడేందుకు సహకరించిన సంతోష్ చారి, మహ్మద్ ఇమ్రాన్‌లను కూడా శాలువ కప్పి సన్మానించారు. దుర్గం చెరువు వంతెనపై వీరు నిలుచుండగా.. రంధ్రాలను శుభ్రం చేస్తున్నప్పుడు ఓ యువకుడు దూకేందుకు యత్నిస్తున్న దృశ్యాలను చూశామని.. ఒకవైపు అతిడిని దూకకుండా మాటల్లో పెట్టి... మరో వైపునుంచి వచ్చి కాపాడినట్టు- ఆ ముగ్గురు డీఆర్ ఎఫ్ ఉద్యోగులు కమిషనర్‌కు వివరించారు.

# జూరాల 12 గేట్లు ఎత్తివేత


**గద్వాల,జూలై28(తెలుగు - వెలుగు):** జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల జలాశయానికి ఇన్ ఎలో 1,00,257 వేల క్యూసెక్కులుండగా ఔట్ ఎలో 92,556 క్యూసెక్కులుగా ఉంది. జూరాల ప్రాజెక్టు 12 గేట్లు- ఎత్తివేసి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318.816 మీటర్లు ఉండగా ప్రస్తుత నీటి నిల్వ 317.170 మీటర్లుగా ఉంది. జూరాల ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 7.795 టిఎంసిలుండగా ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థం 9.657 టిఎంసిలుగా ఉంది. విద్యుత్ ఉత్పత్తి ఐదు కేంద్రాలలో కొనసాగుతోంది.

## వాటర్ ట్యాంక్ స్లాబ్ నిర్మాణ పనులు పరిశీలన




**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** పెదపూడి మండలం కుమార ప్రియంలో సురక్షిత మంచినీటి సరఫరా వాటర్ ట్యాంక్ పైన స్లాబ్ శిథిల స్థితికి చేరడంతో పంచాయతీ నిధులు శానిటేషన్ కి మాత్రమే సరి పోతున్నాయని సర్పంచ్ బిరద వీర వెంకట సత్యనారాయణ స్వామి, వీరాస్వామి, గ్రామ పెద్ద ఫణీంద్ర స్లాబ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయమని ఎంపీడీవో కే నరేంద్ర రెడ్డి ని కోరడం జరిగింది.దీనికి రూ. మూడు లక్షల గ్రాంట్ మంజూరు చేయడం జరిగింది. సోమవారం ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ శివాజీ, డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణ రెడ్డి ట్యాంక్ పై నిర్మిస్తున్న స్లాబ్ ను పరిశీలించి వేగవంతంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వేగవంతంగా చర్యలు చేపట్టి స్లాబ్ నిర్మాణానికి సహకరించిన అధికారులకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇంకా స్లాబ్ నిర్మాణానికి డిప్యూటీ ఎంపీడీవో ఎమ్ఎస్ఎన్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ శివాజీ పలు సూచనలు చేసారు. ప్రజలకు శాశ్వతమైన త్రాగునీరు ఇచ్చేందుకు నిధులు కొరత ఎప్పుడు ఉండదని తెలిపారు.

## కుటుంబ కలహాలు, ఆర్థిక కారణాల వల్ల యువకుడి ఆత్మహత్య



**తెలుగు వెలుగు జూలై 28:** పరీవేద గ్రామానికి చెందిన చాకలి వెంకటేష్ తండ్రి బుచ్చయ్య వయసు 24 సంవత్సరాలు అనే వ్యక్తి తేదీ 27 రాత్రి 9 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరు లేని సమయం చూసి ఉరి వేసుకొని చనిపోయాడు కుటు ంబ కలహా ల కారణంగా మనస్థాపానికి గురి చెందిన వెంకటేష్ ఉరివేసు కొని చనిపోయినట్లు ప్రాథమికంగా తెలుస్తుంది ఇట్టి విషయమై పోలీసు వారు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.




**ఈరోజు జహీరాబాద్ డివిజన్లో వర్కింగ్ జర్నలిస్ట్ మీడియా కౌన్సిల్ యూనియన్ ప్రసిడెంట్ చార్మినార్ ఎక్స్ప్రెస్ ప్రెస్ రిపోర్టర్ జానారెడ్డి గారికి మొగుడంపల్లి (మండల్) సజ్జరావుపేటతండా కు చెందిన కాంగ్రెస్ నాయకులు చవాన్ జైపాల్ గారు మరియు మొగుడంపల్లి (మండల్) ఫోటో గ్రాఫర్ యూనియన్ అధ్యక్షుడు వినోద్ పవార్ ఫోటోగ్రాఫర్ కలిసి జహీరాబాద్ మహీంద్రా కాలనీ లోచార్మినార్ ఎక్స్ప్రెస్ రిపోర్టర్ జానారెడ్డిగారి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ సన్మాన చేయడం జరిగింది**


– జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జులై 28

## బిజెపి పట్టణ ఉపాధ్యక్షులుగా అల్లం అనిల్ కుమార్ గౌడ్ నియామకం



భారతీయ జనతా పార్టీ షాద్నగర్ మున్సిపాలిటీ నూతన కమిటీలో బిజెపిఉపాధ్యక్షుడిగా నన్ను నియమించినందుకుజిల్లా అధ్యక్షులు శ్రీ పతంగి రాజ్ భూపాల్ గౌడ్ గారికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారికి, పట్టణ అధ్యక్షులు హరిభూషణ్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలి యజేస్తున్నాను.ఈ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికికృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.పార్టీ పట్ల నా నిబద్ధతను కొనసాగిస్తూ,మీ అందరి సలహాలు-సూచనలతోబీజేపీ చేపడుతున్న ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ,పార్టీ సిద్ధాంతాలు, నియమాలకు కట్టుబడిపక్షపాతం లేకుండా గెలుపు లక్ష్యంగా పని చేస్తానని అనిల్ కుమార్ గౌడ్ తెలిపారు..

## మూలారెడ్డి వర్ధంతికి “రామవరం” రానున్న మంత్రులు



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** నల్లమిల్లి మూలారెడ్డి తృతీయ వర్ధంతి పురస్కరించుకుని వైవిధ్యంతో అత్యుత్తమ ప్రతిభ కలిగిన ఒక్కో రంగంలోని విశిష్ట వ్యక్తులకు నల్లమిల్లి మూలారెడ్డి స్మారక అవార్డు ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వెల్లడించారు. సోమవారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆగస్టు 1 వ తేదీన టిడిపి వ్యవస్థాపక సభ్యులు, మాజీ ఎమ్మెల్యే,కీర్తిశేషులు నల్లమిల్లి మూలారెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా ప్రముఖ సాహితీవేత్త, కవి బేతవోలు రామబ్రహ్మం,ప్రముఖ మానసిక వైద్యులు,విజ్ఞానంలో మేటి డాక్టర్ కర్రి రామా రెడ్డికి ఈ ఏడాది పురస్కారం ఇవ్వనున్నట్లు తెలిపారు.రామ బ్రహ్మం,రామ రూ.50 వేలు, అభినందన పత్రం,జ్ఞాపికతో సత్కరించనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమానికి రాష్ట్ర హెూమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సాంస్కృతిక,పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, సహచర ఎమ్మెల్యేలు, కూటమి ముఖ్య నేతలు పాల్గొనున్నారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వివరించారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మరమ్మతు పనులు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 28 తెలుగు వెలుగు** :ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలనిజిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్య అధికారులకు సూచించారు. సోమవారం సాయంత్రం పట్టణ కేంద్రంలోని పాత ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లో ఉన్న వార్డ్స్ ను ,వాష్ రూమ్ లు అన్నింటిని పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆసుపత్రి అవసరమైన విభాగాలను అన్నింటిని ఏర్పాటు చేసుకొని ప్రజలకు వైద్య సేవలను అందించే విధంగా ఆసుపత్రిని తీర్చిదిద్దుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారుల కు సూచించారు.ఆసుపత్రి బిల్డింగ్ కు వేస్తున్న పెయింటింగ్ ను పూర్తి చేసి ఆసుపత్రిలో మైనర్ మరమ్మత్తు పనులు పూర్తి చేసి అందుబాటులో కి తీసుకు రావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పిఆర్ఇఇ ఉమేష్, ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

## మా కాలనీలో కనీసం వీధి దీపాలు ఏర్పాటు చేయండి..

- దొంగల బెడదతో భయందోళనకు గురౌతున్నాం
- మున్సిపల్ కమిషనర్తో సాయిబాబా కాలనీ ఫేజ్ 2 మరియు అరుణోదయ కాలనీ వాసుల వేడుకోలు



మున్సిపల్ 6 వ వార్డులో గల సాయిబాబా కాలనీ ఫేజ్ 2 మరియు అరుణోదయ కాలనీ కనీస సౌకర్యాలు కల్పించాలని, కనీసం వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.. కాలనీలలో మేమే స్వయంగా కరెంట్ స్తంభాలు ఏర్పాటు చేసుకున్నామని, వాటికి వీధి దీపాలు సరిగ్గా ఏర్పాటు చేయాలని, కాలనీ లలో నిత్యం దొంగ తనాలు జరుగుతున్నాయని, వీధిదీపాలు పెద్దవి ఏర్పాటు చేయాలని కోరారు. అలానే రోడ్లు వర్షాలకు నడలేని దుస్థితి ఉందని, మురుగు నీరు కూడా పోయే పరిస్థితి లేదని, డ్రైనేజ్ లు, రోడ్లు కోడా వేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కటిక శ్రీనివాస్, శ్రీకాంత్, మల్లికార్జున రెడ్డి, పాండు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

## కేశంపేటలో రూ.25లక్షల వ్యయంతో విద్యుత్ సంబంధించిన మరమ్మతులు ప్రారంభం

**- నిధులు మంజూరు చేయించిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్కి ప్రత్యేక ధన్యవాదాలు**



కేశంపేట గ్రామంలో గత 50 సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ లైన్లతో తరచూ అంతరాయం ఏర్పడుతోందని కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారి దృష్టికి తీసుకెళ్లడంతో, వారు వెంటనే స్పందించి గ్రామంలో శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలను తొలగించి, నూతన స్తంభాలను ఏర్పాటు చేయడంతో పాటు పాడుబడిన విద్యుత్ వైర్లను మార్చేందుకు, అదేవిధంగా గ్రామం విస్తరించడంతో అక్కడి వరకు విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయించారు. ఎన్నో ఏళ్ల సమస్యను తీర్చినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యే శంకర్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.విద్యుత్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేశంపేట మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం, కేశంపేట్ మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, స్థానిక ఎమ్మార్వో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 28 తెలుగు వెలుగు:** వికారాబాద్ జిల్లా లో ప్రజా ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 119 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ భూ సమస్య లు, భూ సర్వే , పెన్షన్ లకు సంబందించి ఫిర్యాదు లు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్ డి ఓ వాసు చంద్ర,డి ఆర్ డి ఓ శ్రీనివాస్,వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్స్ పాల్గొన్నారు.

## మానసిక ధైర్యమే కాపడుతుంది

- మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- జీ తెలుగు న్యూస్ జర్నలిస్టు ఖాజా పాషా (లడ్డు)కు పరామర్శ





మనిషి మానసికంగా ధైర్యంతో ఉండాలి కొన్ని సందర్భలలో దైర్యమే మనల్ని కాపడుతుందని అని మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన షాద్ నగర్ జీ తెలుగు న్యూస్ రిపోర్టర్ ఖాజా పాషా (లడ్డు)ను పరామర్శించారు. సోమవారం శ్రీనగర్ కాలనీలోని జర్నలిస్ట్ స్వగృహానికి వెళ్లి పరామర్శించి ప్రమాదం సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వాహనాలు నడిపే సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని,రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ యుగంధర్, మాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి మీడియా మిత్రులు సాక్షి టీవీ జాకీర్ హుస్సేన్, వి6 రాజేష్, ప్రైమ్ 9 ఆంజనేయులు గౌడ్, నరసింహారెడ్డి, దిశ రమేష్.బీఆర్ఎస్ యువ నాయకులు దినేష్ సాగర్,శివ చారి, కాట సుధీర్, గుట్ట రాజు,బాదేపల్లి గోపాల్ గౌడ్, రవీందర్ రెడ్డి,తుప్పర రవీందర్, లింగారెడ్డి గూడ వీరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

- భక్తులకు అన్నదానం చేసిన పౌల్ట్రీ రైతు గుదే మస్తాన్ రావ్, శివరాణి దంపతులు





షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం చటాన్ పల్లి బివి రావు నగర్ కు చెందిన పౌల్ట్రీ రైతు గుదే మస్తాన్ రావ్, శివరాణి దంపతుల కుమార్తె దివ్యశ్రీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన గుదే మస్తాన్ రావు, శివరాణి, మరియు వారి కుమార్తె దివ్యశ్రీకి దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపి పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, అన్మారి వెంకటయ్య, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, మానపాటి ప్రదీప్ కుమార్, శంకర్ గౌడ్, జి సతీష్, శ్రీనివాసరావు, క్యూసెట్ శ్రీనివాస్, సుప్ప నర్సింలు, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, , హనుమంత్ రెడ్డి, రవీందర్, నరసింహులు. మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు పాల్గొన్నారు..

# కథ స్క్రీన్ ప్లే దర్శకత్వం ఎవరు..

**● ఈ పోలీసులకు ఏమైంది.. ● ఘటనకు పక్షం రోజులు.. ● ఎటూ తేల్చని పోలీసులు.. ● షాద్ నగర్ జర్నలిస్టు కేపీ వాహనం దాడిపై సా.... గుతున్న విచారణ..! ● ఇంతవరకు దోషులు ఎవరో తేల్చని ని వైనం.. ● ఆగ్రహిస్తున్న జర్నలిస్టు సంఘాలు.. ● పోలీసులు ఒత్తిడిలకు లొంగుతు న్నారా.. ● ఎటూ తేల్చకపోవడం పై పలు అనుమానాలు.. ● నిందితులపై చర్యలు తీసుకో వాలంటూ ఇప్పటికే కాంగ్రెస్, టిడిపి, బిజెపి, బిఆర్ఎస్, సిపిఎం, ప్రజా, జర్నలిస్టుల డిమాండ్**

దుండగులు వచ్చారు.. అర్ధరాత్రి వేళ మహేంద్ర తార్ జీపుని ధ్వంసం చేశారు.. దర్జాగా తమ దారిన తాము వెళ్లిపోయారు.. పోలీసులూ వచ్చారు.. తమదైన శైలిలో విచారణ చేశారు.. ఇదంతా జరిగి 15 రోజులు పూర్తయింది.. ఇప్పటిదాకా జీపు పై దాడి చేసింది ఎవరో.. ఏ కారణంతో చేశారో.. తేలలేదు. జర్నలిస్టులపై దాడులు సీరియస్ గా తీసుకుంటామని, ఇలాంటి వారి పట్ల చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వాలు చెబుతున్నాయి. కానీ పోలీసుల తీరు మాత్రం యధావిధిగా ఉంది.. జర్నలిస్టులకే ఈ పరిస్థితి ఉంటే సామాన్యుల సంగతి ఏమిటన్నది ప్రస్తుతం ఎదురవుతున్న ప్రశ్న. షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్, రాష్ట్రస్థాయి జర్నలిస్టు నాయకుడు ఎండి ఖాజాపాషా (కేపీ) ఇంటి వద్ద నిలిపిన జీపు వాహనాన్ని దుశం చేసిన ఘటనలు నేటికీ నిందితులు ఎవరో తెలవలేదు. **ఒక్కసారి ఘటన.. తర్వాత పరిణామాలను పరిశీలిస్తే.. ఇదీ ఘటన..** వార్త అదేవిధంగా హలో షాద్ నగర్ ద్వారా నిజాలను నిర్భయంగా రాసే షాద్ నగర్ జర్నలిస్ట్ కేపీ ఇంటి వద్దకు ఈనెల 13 వ తేదీన అర్ధరాత్రి 12.07 గంటలకు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చారు. ఇంటి బయట మైదానంలో పార్కింగ్ చేసి ఉన్న అతని వాహనాన్ని వెనుక భాగం, ముందర అద్దాన్ని ధ్వంసం చేశారు. సుమారు 50 వేల వరకు నష్టం వాటిల్లింది. మరుసటి రోజు ఇది గమనించిన కేపి 14వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రొబెషనరీ ఎస్సై శ్రీకాంత్ సంఘటన స్థలానికి వచ్చి విచారణ నిర్వహించాడు. ఎవరిపైన అనుమానం ఉందా.. ఈ మధ్యకాలంలో ఏమేమి వార్తలు రాశారు.. పార్టీలతో ఎలాంటి సంబంధాలు ఉన్నాయి.. కాలనీ వాళ్లతో ఎలాంటి సంబంధాలు ఉన్నాయి.. మీ మీద ఎవరికైనా కోపంగా ఉందా.. ఇలాంటి ఎన్నో ప్రశ్నలను సంధించారు. కేపీ తన అనుమానాలను వారికి స్పష్టంగా వినిపించారు. కట్ చేస్తే.. **చర్యలు ఎక్కడ..** ఈ సంఘటన విషయంలో ఇప్పటిదాకా ఎలాంటి చర్యలు పోలీసుల ద్వారా కనిపించలేదు. సంఘటన అనంతరం తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తోపాటు, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ , రఘు, బిజెపి నాయకులు అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, కార్మిక నేత పినపాక ప్రభాకర్, సిపిఎం నాయకులు ఎన్ రాజు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టు సంఘాల నాయకులు ఇలా



చాలామంది వచ్చి పరామర్శించి వెళ్లారు. ఇప్పటికీ బీఆర్ఎస్ నాయకులు కేసు విచారణ ఏమైందంటూ ప్రశ్నిస్తున్నారు. కానీ పోలీసులు మాత్రం ఇప్పటిదాకా దీనిపై ఎలాంటి అతిగతి లేదు. నిజాలను ఇప్పటిదాకా నిగ్గు తేల్చలేదు. అసలు పట్టణంలో ఏం జరుగుతోంది.. కేసు పురోగతి ఎందుకు ప్రశ్నార్థకమవుతుంది.. ఈరోజు వాహనంపై దాడి జరిగింది.. రేపు మనిషి పై దాడి జరిగితే పరిస్థితి ఏమిటి.. అప్పుడు కూడా ఇలాగే చూసి చూడనట్లు వదిలేస్తారా.. అని జర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటిదాకా ఈ కేసు మిస్టరీ గానే ఉండడం పలు అనుమానాలకు దారితీస్తుంది. అంతకుముందు కొంతమంది నాయకులు కేపీపై రాజకీయ గడ్డీ పెట్టుకున్నారు, ఇటీవల రాసిన కొన్ని వార్తలు సంచలనంగా మారాయి. ఈ నేపథ్యంలో దాడులు జరిగాయా.. లేక కేపికి ఎవరైనా వృత్తిపరంగా శత్రువులు ఉన్నారా ఈ ఘటనకు ముందు



ఏవైనా సంఘటనలు చోటుచేసుకున్నాయా లాంటి అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు వాటిలో ఫిర్యాదులు అది కూడా ఎటు తేలకుండా ఉండిపోయింది. రాష్ట్రవ్యాప్తంగా మీడియాపై దాడులు జరుగుతున్నాయి. అదే సమయంలో కేపీపై కూడా దాడి జరిగింది ఒక కారణమైతే కక్షపూరితంగా ఎవరైనా వ్యవహరించారా అనే అనుమానాలు కూడా లేకపోలేదు. ప్రస్తుతం కొందరు రాజకీయ పార్టీ నాయకులు ఈ అంశంలో కొత్త వాదనలు అనుమానాలు వినిపిస్తుండడంతో అసలు ఈ సంఘటనకు కథా స్క్రీన్ ప్లే డైరెక్షన్ ఎవరు ఏం జరుగుతుంది ఎవరు చేస్తున్నారు అన్న వాస్తవాలు పోలీసులు నిజాలు తేల్చాలి.

---

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఓ వీధి రౌడీ..!

**శిశుపాలుడి తప్పుల్లా కౌశిక్ రెడ్డి తప్పులు 100 పూర్తి**

**మూడు నెలల్లో చూసుకో నీ సంగతి ఏం జరుగుతుందో..**

**నిచమైన భాష, ఇంత దిగజారుడుతనం అవసరమా..**

**అధికార తాపత్రయం కోసం రాజకీయాలను భ్రష్టు పట్టించారు**

**కుక్కలకు ఉన్న విశ్వాసం మీకు లేకుండా పోయింది**

**నీలా దిగజారి విమర్శించాలంటే ఎంతకైనా తెగిస్తాం..**

**"షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్" అల్టిమేటం**

బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఓ వీధి రౌడీల ప్రవర్తిస్తున్నాడు.. పార్టీ మెప్పుకోసం నీచమైన భాషను వాడుతూ పూర్తిగా దిగజారిపోయాడు.. నీవు మాట్లాడినట్టుగా నీ కన్నా ఎక్కువగా మా కార్యకర్తలు మాట్లాడగలరు.. కానీ మాకు సంస్కారం అడ్డు వస్తుంది.. శిశుపాలుడి తప్పుల్లా నీ తప్పులు కూడా 100 పూర్తయ్యాయి.. మూడు నెలలు ఆగు నీ సంగతి ఏంటో చూస్తాం..! అంటూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి అల్టిమేటం జారీ చేశారు. సోమవారం షాద్ నగర్ ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీరుపై ధ్వజమెత్తారు. తెలంగాణలో రాజకీయ విలువలను పూర్తిగా దిగజార్చుతూ దురహంకారాన్ని ప్రదర్శిస్తూ సీఎం రేవంత్ రెడ్డి పై దుష్ప్రచారం చేస్తున్న పాడి కౌశిక్ రెడ్డి తన తీరు మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. లేనిది ఉన్నట్టుగా దుష్ప్రచారానికి పాల్పడుతూ వికృత చేష్టలు చేస్తున్న పాడి కౌశిక్ రెడ్డి రాజకీయ విధానాలు రాజ్యాంగానికే విరుద్ధంగా ఉన్నాయని మండిపడ్డారు. రోజురోజుకు బిఆర్ఎస్ నాయకులు విలువలు దిగజార్చుతున్నారని బజారులో కుక్కల కన్నా హీనంగా ప్రవర్తిస్తున్నారని వాటికైనా కనీసం విశ్వాసం ఉంటుందని ఎమ్మెల్యే విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ వెప్పు కోసం దిగజారుడుతనాన్ని ప్రదర్శిస్తున్న పాడి కౌశిక్ రెడ్డి తన రాజకీయ వైఖరి మార్చుకోకపోతే గుణపాఠం చెబుతామని అన్నారు. రాజకీయాల్లో భార్యా పిల్లలను అడ్డంగా పెట్టుకుని ఎమ్మెల్యేగా గెలిచిన పాడి



కౌశిక్ రెడ్డి మళ్ళీ అదే ప్రయత్నం చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా విమర్శిస్తున్న పాడి కౌశిక్ రెడ్డి పై చట్ట ప్రకారమే చర్యలకు ఉపక్రమిస్తామని తమ కాంగ్రెస్ కార్యకర్తలు తలుచుకుంటే ఏమవుతుందో ప్రజలకు తెలుసని కానీ తాము సమయమనం పాటిస్తున్నామని అన్నారు. తెలంగాణ త్యాగాల గడ్డ అని ఇక్కడ పోరాటాలు పౌరుషాలు కొత్తేం కాదని తాము పౌరుషం చూపిస్తే ఏం జరుగుతుందో పాడి కౌశిక్ రెడ్డి గ్రహించాలన్నారు. ఓ వీధి రౌడీలా కౌశిక్ రెడ్డి ప్రవర్తిస్తున్నాడని శాసనసభ ద్వారా శాసన చట్టాల ద్వారా రాజ్యాంగంపై ప్రమాణం చేసి నేడు ఒక ఎమ్మెల్యే మాట్లాడని మాటలను మాట్లాడుతున్నాడని దీనిని ప్రజలు గమనించాలని సూచించారు. ఒక ఎమ్మెల్యేగా కాకుండా వీధి రౌడీలా ప్రవర్తిస్తున్న కౌశిక్ రెడ్డి విజ్ఞతకే కాంగ్రెస్ పార్టీ వదిలిపెడుతుందని పేర్కొన్నారు. **అధికారం చేజారిందని కడుపుమంట..** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు దాటిందని ఈ మాత్రానికే బిఆర్ఎస్ పార్టీకి కడుపు మండుతుందని ఓర్చుకోలేకపోతున్నారని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. సమాజంలో రాచరిక పాలన కనుమరుగైందని దొరల పాలనను ప్రజలు అంతమొందించారని ఆ తర్వాత కెసిఆర్ కుటుంబ పాలనకు చమర గీతం పాడారని ప్రజాస్వామ్య ప్రభుత్వాలు రాజ్యం ఏలుతున్నాయని దీనిని కేసీఆర్ గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. అధికారంలో వచ్చేందుకు తాపత్రయ పడుతున్న టిఆర్ఎస్ పార్టీ గడిచిన 15 నెలల్లో అస్తమానం ప్రభుత్వం పై విమర్శలు చేస్తూనే వస్తుందని దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తెలంగాణ సెంటిమెంటును ఉద్యమాన్ని వాడుకొని కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన కెసిఆర్ మళ్లీ అధికారంలోకి రావడం కల అని అన్నారు. మరో జన్మ ఎత్తిన కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కాలేడని స్పష్టం చేశారు. తమ కుటుంబం ముందు సత్యహరిచంద్ర కుటుంబం కూడా దిగదుడుపే అన్న ధోరణితో కేసీఆర్ కుటుంబ సభ్యులు వ్యవహరిస్తున్నారని వారి ప్రవర్తన తీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వారు ఎవరు ప్రజలకు మొత్తం తెలుసు అన్నారు. **మీడియా గ్రహించాలి..** రాష్ట్రంలో ప్రస్తుతం బిఆర్ఎస్ నాయకులు ప్రవర్తిస్తున్న తీరు మీడియా గమనించాలని వాస్తవాలను ప్రజలకు చేరవేయాలని ఎమ్మెల్యే శంకర్ కోరారు. ప్రజాస్వామ్యంలో వాస్తవాలను ప్రతిబింబించే బాధ్యత మీడియా పైనే ఉందని మీడియా తలుచుకుంటే ఎవరు తప్పు చేసినా చీల్చి చెండాడుతుందని తనకు ఆ నమ్మకం ఉందని ఎవరు తప్పు చేసినా వదలకూడదని ప్రస్తుతం రాష్ట్రంలో రాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్న భాష వ్యవహరిస్తున్న తీరు తప్పుడు పద్ధతులను ఎండగట్టాలని మీడియాకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు ఎంతో ఓపిక పట్టణం ఇకపై ఓపిక పట్టే ప్రసక్తే లేదు.. ప్రజాస్వామ్యాన్ని గౌరవించి ముందుకు సాగుతున్నాం కౌశిక్ రెడ్డి లాంటి వీధి రౌడీలను ఎదుర్కోవడం తమకు కాంగ్రెస్ పార్టీకి పెద్ద సమస్య కాదని కాకపోతే ఆలోచిస్తున్నామని మూడు నెలల్లో తప్పకుండా ఫలితం చూపిస్తామని హెచ్చరించారు. **మీరు సత్యహరిశ్చంద్రులా..** సిగ్గుండాలి ఎదుటి వ్యక్తులను మాట్లాడేటప్పుడు వాస్తవాలు ఏమిటో తెలుసుకొని మాట్లాడాలని ఎమ్మెల్యే శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్య హరిశ్చంద్రుడిలా మాట్లాడుతున్న కొందరు ప్రతిపక్ష నాయకులు వాస్తవాలు ఏమిటో తెలుసుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలో డ్రగ్స్ మూలాలకు ఆధ్యుడు ఎవరో తమకు తెల్వదా అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ మయంగా మార్చిన నాయకుడు గల్లి గల్లి కి బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి మద్యం ఎరులై



పారేలా చేసింది ఎవరని ప్రశ్నించారు. డ్రగ్స్ కు బానిసై పట్టుబడి పరీక్షలు చేయొద్దని కోర్టు ద్వారా ఆర్డర్ పొందింది ఎవరని ప్రశ్నించారు. కళాశాలలో గంజాయి చాక్లెట్లు విచ్చలవిడిగా లభిస్తున్నాయని డ్రగ్స్ దొరుకుతుందని దీనిని విస్తృతం చేసిన పాపం ఎవరిదో ప్రజలకు తెలుసని దెప్పి పొడిచారు. ఒరిస్సా పశ్చిమబెంగాల్ ను మించి ఇక్కడ మత్తు వ్యాపారాన్ని నడిపించిన ఘనత అందరికీ ఎరుకే అన్నారు.సీఎం రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శిస్తున్న వారికి రాబోయే భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ప్రజాస్వామ్యం ఎవరి సొత్తు కాదని రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ నేడు 42 శాతం బి సి రిజర్వేషన్ తీసుకురావడం ప్రతిపక్షానికి గిట్టడం లేదని అందుకే కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ పేరు వస్తుందోనని భావించి తప్పుడు ప్రచారాలు తప్పు రాజకీయాలు రాష్ట్రంలో ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఒకరు డ్రగ్స్ కు బానిసయితే మరొకరు మద్యం జాతిపితా అని ఎన్ని తలకింద తపస్సులు చేసిన ప్రతిపక్షం అనుకున్నది నెరవేరదని ఎమ్మెల్యే కరాకండిగా చెప్పారు. ఎగిరెగిరి మిడిసిపడుతున్న నాయకుల సంగతి త్వరలోనే తేలుస్తామని ఎమ్మెల్యే శంకర్ నర్మగర్భంగా చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, జంగా నరసింహా యాదవ్, రాజు, శ్రీకాంత్ రెడ్డి, హరేందర్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, చెంది తిరుపతిరెడ్డి పురుషోత్తం రెడ్డి బాలరాజ్ గౌడ్, అగ్గనూర్ బస్వం, శ్రీను నాయక్ నెహ్రూ నాయక్ వీర్లపల్లి అన్వర్ దర్శన్ గౌడ్ లింగారెడ్డి గూడ అశోక్ గంగమోని సత్తయ్య పాల్గొన్నారు.

---

# బోగస్ పెన్షన్ల తొలగింపు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం: ఎన్పి ఆర్డి

**● బోగస్ పేరుతో అర్హుల పెన్షన్లు తొలగిస్తే ఉద్యమమే..!**

**● నిజమైన లబ్ధిదారులపై అన్యాయం జరిగితే ఊరుకోం**

**● ఎన్పి ఆర్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కోని రాజు హెచ్చరిక**

బోగస్ పెన్షన్ల తొలగింపుపై ప్రభుత్వ నిర్ణయాన్ని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) స్వాగతించింది. అయితే, అదే పేరుతో అర్హులైన లబ్ధిదారుల పెన్షన్లు కూడా రద్దు చేస్తే తీవ్ర నిరసనలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించింది.రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కోని రాజు సోమవారం విలేకరులతో మాట్లాడారు. చేయూత పెన్షన్ పునఃసమీక్షలో ఫేస్ రికగ్నిషన్‌ను తప్పనిసరి చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్రంగా బాధపడుతున్నారు. ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడం, అనారోగ్యం, ఉపాధి కోసం వలసలు వెళ్లిన లబ్ధిదారులు ఈ ప్రక్రియలో పాల్గొనలేకపోతున్నారు. దీని వల్ల నిష్కారణంగా వారి పెన్షన్లు నిలిపివేసే పరిస్థితి ఏర్పడుతోంని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 42.67 లక్షల మంది లబ్ధిదారులు పెన్షన్లు పొందుతున్నారు. వీరిలో 22.72 లక్షల మందికి పోస్టల్ ద్వారా, 19.95 లక్షల మందికి బ్యాంకు ద్వారా పెన్షన్లు పంపిణీ అవుతున్నాయి. ప్రభుత్వం ప్రతినెలా సుమారు రూ.1,000 కోట్లకు పైగా పెన్షన్ల కోసం ఖర్చు చేస్తోంది.ఇప్పటికే బ్యాంకు ద్వారా మూడు నెలలు డబ్బు డ్రా చేయని వారి పెన్షన్లు నిలిపివేసిన ఘటనలు చోటుచేసుకున్నాయని వారు గుర్తు చేశారు. ఫేస్ రికగ్నిషన్ చేయలేకపోయిన అర్హుల పెన్షన్లు కూడా రద్దు చేస్తే తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.అనారోగ్యం, వలసలు వంటి కారణాలతో రికగ్నిషన్‌కు హాజరు కాలేకపోయిన వారికి మినహాయింపులు ఇవ్వాలి. లేకపోతే ప్రత్యామ్నాయ పద్ధతులు చేపట్టాలి. అర్హులు బాధితులుగా మారే పరిస్థితి తలెత్తితే ఉవ్వెత్తున ఉద్యమ పోరాటం చేస్తామని జిల్లా కమిటీ స్పష్టం చేసింది.



---

# ఘనంగా నాగులచవితి వేడుకలు





**శిరువెళ్ళ ప్రతినిధి :** మండలంలోని పలు గ్రామాలలో సోమవారం నాగులచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కర్నూలు కడప 40వ జాతీయ రహదారిలో వెంకటాపురం గ్రామం సమీపంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన నాగుల చవితి పండుగ సందర్భంగా నాగుల స్వామి విగ్రహ లకు ఘనంగా అధిక సంఖ్యలో మహిళలు తరలి వచ్చి పూజ కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలు పోశారు. పాయసము ,నూగు పిండి, చలి పిండి తదితర పిండి వంటకాలు చేసి నైవేద్యంగా పెట్టి కాయ కర్పూరం సమర్పించారు. పిల్లా పాపలతో వెళ్లి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. పసుపు, కుంకుమలతో ప్రత్యేకంగా అలంకరించి వత్తుల మాలలతో, పూలమాలతో అలంకరించారు. ఈ పూజ కార్యక్రమాలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్తులే కాకుండా ఇతర గ్రామాల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. అలాగే సమీపంలో ఉన్న ఆంజనేయ స్వామిని దర్శించుకుని కోరికలు నెరవేర్చడంతో తమ ముక్కుబడులను తీర్చుకున్నారు అనంతరం కాయ కర్పూరం నోసంగి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# విద్యార్థుల చావులన్ని ప్రభుత్వ హత్యలే...

**● ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కార్యదర్శి వడ్ల శ్రీకాంత్ ● విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు**

ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కుంటబడి స్కూల్ ని సందర్శించారు. అక్కడ విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు. ఈ మధ్యకాలంలో వరుస ఫుడ్ పాయిజన్లు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. అలాగే ఫుడ్ పాయిజన్ ద్వారా చనిపోతున్న విద్యార్థులందరికీ ప్రభుత్వం న్యాయం చేయాలని వారు కోరారు. తెలంగాణలో ఇటీవలి ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు ప్రజలలో ఆందోళన కలిగించాయి. ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం మరియు ఆహార భద్రతా ప్రమాణాలను సరిగా అమలు చేయకపోవడం ఈ సమస్యకు ప్రధాన కారణాలు ఫుడ్ పాయిజనింగ్ సమస్యలపై ప్రభుత్వ వైఫల్యాలను విశ్లేషిస్తూ, వాటిని నివారించడానికి అవసరమైన చర్యలను తీసుకోవాలి. తెలంగాణలో, గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు తరచూ నమోదవుతున్నాయి. నిర్మల్ జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో 10 మంది విద్యార్థినులు కలుషిత ఆహారం కారణంగా అస్వస్థతకు గురయ్యారు. అసమర్థంగా



వండిన ఆహారం, సరైన అవగాహన లేని సిబ్బంది ఈ ఘటనలకు కారణమని తెలుస్తోంది. అదేవిధంగా, నాగర్‌కర్నూల్‌లో జరిగిన ఒక ఘటనలో, విద్యార్థులు తీవ్ర అస్వస్థతతో ఆసుపత్రిలో చేరారు, కానీ ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేకపోవడం సిగ్గుచేటు... విద్యార్థులు వరుస పాయిజన్లతో చనిపోతా ఉంటే ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదో వివరణ ఇవ్వాలి అలాగే విద్యాశాఖకు ఒక మంత్రిని కేటాయించి గురుకులాలలో పర్యటించి విద్యార్థుల సమస్యలు తెలుసుకోవాలి అక్కడున్నటువంటి సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలి అని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ టౌన్



ఉపాధ్యక్షులు ఆదిల్ మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు ఖయ్యూం, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా జర్నలిస్ట్ సలీం జన్మదిన వేడుకలు ఘనంగా జన్మదిన వేడుకలు

**- సలీంను సన్మానించిన జర్నలిస్టులు, మిత్ర బృందం**



స్నేహశీలి సీనియర్ పాత్రికేయుడు బిల్డర్ జర్నలిస్ట్ సలీం జన్మ దిన వేడుకలను ఆయన మిత్ర బృందం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. న్యూ సిటీ కాలనీలోని ఆయన స్వగృహంలో సీనియర్ జర్నలిస్టు లక్కాకుల రమేష్ కుమార్, జర్నలిస్టు నాయకులు మన్సూర్ అలీ ఖాన్, ఫిరోస్, హఫీజ్ తదితరులు సలీం జన్మదిన సందర్భంగా కలుసుకొని శాలువాతో సన్మానించి బొకేలను అందజేశారు. స్నేహశీలిగ ఇంత పేరు ప్రఖ్యాతులు తెచ్చుకొని నిర్మాణ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకత ఏర్పర చుకున్న సలీం నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మిత్రబృందం ఆశించారు. పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని సీనియర్ జర్నలిస్టులు మన్సూరాబాద్ లక్కాకుల రమేష్ ఫెరోస్ తెలిపారు.

## ఇప్పటికీ దుండగులను గుర్తించకపోవడంపై వెనుక దాగి ఉన్న ఆంతర్యమేమిటి

**● బాధ్యతయుత ప్రతిపక్షంగా మేము అధికార యంత్రాంగాన్ని ప్రశ్నిస్తున్నాం**

**● దాడికి పాల్పడిన వ్యక్తుల వివరాలను ప్రజలకు తెలపాలి**

**● బీఆర్ఎస్ నాయకులు, లింగారెడ్డి గూడ మాజీ ఎంపీటీసీ బిశ్వ రామకృష్ణ**



జర్నలిస్టు ఖాజా పాష కారు అద్దాలను పగలగొట్టిన దుండగులను గుర్తించడంలో పోలీసులు ఎందుకు అలసత్వం వహిస్తున్నారో చెప్పాలని లింగారెడ్డిగూడ మాజీ ఎంపీటీసీ బిశ్వ రామకృష్ణ కోరారు. దాడి జరిగి 15 రోజులు గడుస్తున్న విచారణ పేరుతో పోలీసులు ఎందుకు కాలయాపన చేస్తున్నారని, అలసత్వం వెనకాల ఎవరి హాస్తం ఉందని ప్రశ్నించారు. ప్రజల పక్షాన నిలిచే జర్నలిస్టు ఆస్తులపై దాడులు జరిగితే కూడా ప్రజా పాలనలో చర్యలు ఉండవా అని పేర్కొన్నారు. దాడి జరిగిన సందర్భంలో పట్టణానికి చెందిన నాయకులు, పలువురు మేధావులు పెద్ద సంఖ్యలో బాధిత జర్నలిస్టును పరామర్శించారని, ఆ పరామర్శించిన నేతలు, మేధావులు దుండగులను గుర్తించకపోవడంపై ఎందుకు స్పందించడం లేదని వాపోయారు. దుండగుల పూర్తి వివరాలను తెలిపేంతవరకు పోలీసులపై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. బాధ్యతయుత ప్రతిపక్షంగా ప్రజల తరపున ప్రశ్నిస్తూ ఉంటామని తెలియజేశారు.

## రాజకీయ లబ్ధి కోసం బిజెపి, బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు...

**● టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** బిజెపి టిఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పై కువిమర్శలు చేస్తున్నారని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ పేర్కొన్నారు. టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ తమ పాలనలోని తప్పులను తన చేతగానితనాన్ని ప్రస్తుత ప్రభుత్వంపై వేయాలని చూస్తున్నారన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగుబాటుకు పగుళ్లకు కాంగ్రెస్ నాయకులే కారణం అంటూ కేటీఆర్ చేసిన విమర్శలను రమేష్ ఎద్దేవా చేశారు. ప్రభుత్వాన్ని నువ్వు నడుపుతూ కూడామేడిగడ్డ కుంగుబాటుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోకుండా రెండేళ్ల తర్వాత ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై నెపం వేయాలని చూడడం నీ చేతగానితనానికి నిదర్శనం అన్నారు. మేడిగడ్డ విషయంలో కేటీఆర్ మతి ఉండే మాట్లాడుతున్నారా అంటూ రమేష్ ప్రశ్నించారు. అదేవిధంగా కేటీఆర్ ఇటీవల భాజపా నాయకుడు సీఎం రమేష్ వద్ద ఓ సామాజిక వర్గం పై బూతులు మాట్లాడుతూ విమర్శించడాన్ని అయన సోమవారం కూకట్పల్లి నియోజకవర్గం పార్టీ కార్యాలయం హేమ దుర్గ భవన్ నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు. రాజకీయ అవసరాల కోసం వాడుకున్నన్నాళు వాడుకొని ఇప్పుడు ఆ సామాజిక వర్గాన్ని విమర్శించడాన్ని ఆయన తప్పు పట్టారు. బీసీల అభివృద్ధికి 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటు ఆమోదం కోసం పంపించిందన్నారు. అయితే ఈ విషయంలో ఎక్కడ కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ ఆదరణ పెరుగుతుందోనని భావించిన భాజపా నాయకులు బీసీ రిజర్వేషన్లు పై కూడా విమర్శలకు దిగటం వారి అజ్ఞానానికి నిదర్శనంగానిలుస్తుంది అన్నారు. కేంద్ర మంత్రి స్థాయిలో ఉన్న బండి సంజయ్ సైతం తన అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ముస్లిమ్స్ కు లబ్ధి చేకూరుతుందని చెప్పడాన్నితిరస్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేయాలని చూస్తుందన్నభాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు మాటలను బండిరమేష్ ఖండించారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ జరగనీయదని అదే జరిగితే దోషులపై కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలోని రైతులందరికీ యూరియాను అందుబాటులో ఉంచుతుందని బండి రమేష్ పేర్కొన్నారు.

## బుడ్డి తండాలో వైద్య శిబిరం

**● తండ వాసులకు ఉచిత మందులు పంపిణీ**

**● 56 మందికి వైద్యపరీక్షలు: ఎం.ఎల్.హెచ్.పి మమత**

**నరసింహుల పేట జూలై 27:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాల పెల్లి వైద్యాధికారి డాక్టర్ కవిత ఆదేశాల మేరకు సోమవారం ముంగిమడుగు ఉపకేంద్రము , బుడ్డితండాలో ఆరోగ్య వైద్య శిబిరము మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినదిఈ వైద్య శిబిరములోఎం.ఎల్.హెచ్.పి మమత. 56 మందికి బీపీ షుగర్ పరీక్షలు మరియు డెంగ్యూ , మలేరియా ఆర్ డి టి. పరీక్ష చేసి మందులు ఉచితంగా అందజేసినట్లు మమతతెలిపారు ఈ కార్యక్రమంలో ఆశాలు ముత్యం ఉమా తోపాటు తదితరులుపాల్గొనడం జరిగినది.

## కేసముద్రం పాస్టర్స్ లీడర్స్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**కేసముద్రం,జూలై 28:** కేసముద్రం మండలంలో కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం పరలోక ప్రార్థన సహవాస పాస్టర్స్,లీడర్స్ కమిటీని బిలీవర్స్ చర్చిలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ నూతన కమిటీకి గౌరవ అధ్యక్షులుగా జాన్ మహబూబ్, అధ్యక్షులుగా బనిశెట్టి వెంకటేష్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పుల్లెంల శ్రీధర్,ప్రధాన కార్యదర్శిగా డి.లాల్ సింగ్,సహాయ కార్యదర్శిగా వి.జోసెఫ్, కోశాధికారిగా టి.జాన్ వెస్లీ,సలహాదారులుగా ఈ. డేవిడ్ రాజ్,బి.విక్టర్ పాల్ఈ కమిటీ ప్రపంచ శాంతి, దేశ, రాష్ట్రాల అధికారులు, ప్రజల క్షేమం కోసం ప్రార్థనలు చేయడమే కాకుండా, నిరుపేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు విద్య, వైద్యం, వస్త్రదానాలు, రక్తదాన శిబిరాలు వంటి సహాయక కార్యక్రమాలను చేపడుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

## ఆల్విన్ కాలనీలో మృతి చెందిన మహిళను పరామర్శించిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం డివిజన్ ఎన్టీఆర్ నగర్ లోని ఉత్కార్ లక్ష్మి (49) అనే మహిళ ఇటీవల కల్తీ కల్లు తాగి తీవ్ర అస్వస్థతకు గురై ఈ ఎస్ ఐ హాస్పిటల్ లో చికిత్స పొంది డిస్చార్జ్ అయ్యి ఇంటికి వచ్చాక ఆదివారం రాత్రి ఫిడ్స్ వచ్చి మృతి చెందింది. విషయం తెలుసుకున్న బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు వెంటనే వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుం సభ్యులను పరామర్శించి వారి దహన సంస్కారాలకు అర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఖాజా, రాములు గౌడ్, రాజు, స్వామి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు తునికి బిక్షపతి కుటుంబానికి 50కిలోల బియ్యం ఆర్థిక సహాయం అందచేత

**● అందచేసిన బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్య**

**యాదాద్రి భువనగిరి జూలై 28:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మరియు పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన తునికి బిక్షపతి నిరుపేద కుటుంబం కావడంతో ఆ కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్య 50 కిలోల బియ్యం మరియు ఆర్థిక సాయం అందించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న యాదగిరిగుట్ట టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్, ఐదవ వార్డు అధ్యక్షులు గోర్ల నరేష్ నేత, షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



## స్థానికంగా డాక్టర్స్ 24 గం.లు అందుబాటులో ఉండాలి

**● అన్ని రకాల రక్త పరీక్షలు పిహెచ్‌సిలో నిర్వహించాలి**

**● పాము, తెలు విష సర్పాలా విరుగుడు వాక్సిన్‌లు అందుబాటులో ఉండాలి**

**● నెల్లికుదురు పిహెచ్‌సి ముందు ప్రగతిశీల యువజన సంఘ పివైఎల్ ఆధ్వర్యంలో ఆందోళన ● జిల్లా కార్యదర్శి బట్టు చైతన్య**

**నెల్లికుదురు జూలై 27:** వర్ష కాలం సీజన్ ప్రారంభం అయిందున నెల్లికుదురు మండల వ్యాప్తంగా సీజనల్ వ్యాధులను అరికట్టాలని అదేవిధంగా స్థానికంగా డాక్టర్లు 24 గం అందుబాటులో ఉండాలని నెల్లికుదురు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి.హెచ్.సి ముందు ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ వైద్య అధికారి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూపి వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి కా!ఇరుగు అనిల్ అధ్యక్షతన జరిగిన ఈ ఆందోళన కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి బట్టు చైతన్య మాట్లాడుతూ ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు భాగంగా నేడు నెల్లికుదురు పి హెచ్ సి.ముందు ఆందోళన నిర్వహించినట్లు వారు తెలిపారు తెలంగాణ ప్రభుత్వం వైద్య రంగ సమస్యలు పరిష్కారం చేయడం లో పూర్తిగా విఫలంఅయింది అని, వర్షాకాలం సీజన్లో టైపాయిడ్, మలేరియా, డెంగీ లాంటి విషజ్వరాలు వస్తున్నాయి అని, వ్యవసాయ పనులు ప్రారంభం అయ్యాయి అని పాములు, తెలు వీస సర్పాల తో ప్రమాదం పొంచి ఉన్నది అని,వాక్సిన్ అందుబాటులో ఉంచాలని దోమతెరలు పంపిణి చేయాలనీ, గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చెయ్యాలని లేని యడల జిల్లా వైద్య కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని, వారు అన్నారు.ఈ కార్యక్రమం లో పి వై ఎల్ నాయకులు సయ్యద్ పాషా, రాజేష్, స్టాలిన్, విజయ్, ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు విప్లవాభినందనలతో ఇరుగు అనిల్ జిల్లా సహాయ కార్యదర్శి పి వై ఎల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు


## పత్తి, వరి పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి వాహిని

**దంతాలపల్లి జులై 28:** దంతాలపల్లి మండలంలోని కుమ్మరి కుంట్ల, గున్నేపల్లి రెవెన్యూ గ్రామ శివారులలో సోమవారం రోజు పత్తి, వరి పంటలను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ,వరి నార్లు వేస్తున్న సమయంలో, నారు కట్టలు కట్టి,నారు వేసే ముందు నారు కొనలను సుమారు ఒక ఇంచు వరకు తుంచి వేయడం వలన ముగి పురుగు గుడ్ల దశ నాశనం అయ్యే అవకాశం ఉంటుందని సూచించారు.అలాగే, వరి నాటిన మూడు నుంచి ఐదు రోజుల్లోపు పెట్టిలక్లోర్ 50% EC 500 ml గడ్డి మందును వాడుకోవాలని సూచించారు.పత్తి పంటలో పెనుబంక, మసీపేను,ఇతర రసం పీల్చే పురుగుల నివారణకు అసెటామాప్రైడ్ 20% SP లేదా ఫిప్రోనిల్ 5% SC వాడుకోవాలని వారు సూచించారు.వ్యవసాయ విస్తరణ అధికారి దీక్షిత్ కుమార్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.





# అనంత్ డైమండ్స్ నుండి అద్భుతమైన బ్రైడల్ జ్యువెలరీ ఎగ్జిబిషన్




**హైదరాబాద్ జూలై 28:-** ప్రఖ్యాత ఆభరణాల బ్రాండ్ అనంత్ డైమండ్స్, తన ప్రత్యేక బ్రైడల్ జ్యువెలరీ ఎగ్జిబిషన్ ను జూలై 26 మరియు 27 తేదీలలో హెూటల్ అభినంద్ గ్రాండ్, కూకట్‌పల్లి లో ఘనంగా నిర్వహించింది. ఈ ప్రదర్శనను శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ స్వయంగా ప్రారంభించారు. ఈ రెండు రోజుల ప్రదర్శనకు వందల సంఖ్యలో సందర్శకులు హాజరై, అనంత్ డైమండ్స్ ప్రత్యేక డిజైన్లను, అధిక నాణ్యతను, కళాత్మకతను ఎంతో మెచ్చుకున్నారు. సంప్రదాయ దేవాలయ నమూనాల నుంచి ఆధునిక డైమండ్ డిజైన్ల వరకు ప్రతి డిజైన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా అనేక మంది మహిళలు మరియు పెళ్లికూతుళ్లు తమకిష్టమైన బ్రైడల్ జ్యువెలరీను ఎంచుకున్నారు. అందరూ మా కలెక్షన్‌ను ఎంతో ఇష్టపడి, ప్రశంసించారు. అనంత్ డైమండ్స్ అధినేత లు జాస్తి అనంత్ పద్మ శేఖర్, జాస్తి భాను ప్రకాష్, జాస్తి విష్ణు ప్రియ షో రూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదానం

**• అధ్యక్షుడు లయన్ పి శ్యామ్**




**రాయచోటి జులై 28:-** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో పోలు దేవ ప్రసాద్ రెడ్డి ఆర్థిక సహాయంతో చిత్తూరు రోడ్డు మార్గాన గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షుడు శ్యామ్ తెలిపారుఅనంతరం దాత పోలు దేవ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నా కుటుంబ సంక్షేమం కోసం నా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈరోజు చిత్తూరు రోడ్డు మార్గాన గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ ఎస్.షంషీర్ వలి,దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పూజలు



**ప్రొద్దుటూరు జులై 28:-** ప్రతి సంవత్సరం శ్రావణ మాస ప్రారంభంలో చవితి నాడు వచ్చే విశేష పర్వదినం నాగుల చవితి సందర్భంగా సోమవారం పట్టణ ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో వున్న పుట్టల్లో, శివాలయాలలో వున్న నాగశిలల వద్ద పాలు పోసి చలివిడి, నువ్వుల పిండి ముద్దలు, పండ్లు సమర్పించి పుట్ట మట్టిని బంగారంగా భావించి తిలకధారణ చేసుకున్నారు. అదేవిధంగా పుట్టలున్న ఆలయాల్లో పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

# సోమవారం వచ్చిందంటే రోడ్డుపై నడవాలంటే భయం భయం...



**పత్తికొండ జులై 28:-** ఇప్పటికే ఇరుకు దారులు... రెండు వాహనాలు వచ్చాయంటే మూడో వాహనం రావడానికి ఇబ్బంది పడాల్సిన పరిస్థితి... అలాంటి దారిలో సోమవారం వచ్చిందంటే చాలు వాహనదారులు ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది... ఇది కర్నూలు జిల్లా పత్తికొండలోని గుత్తిమలుపు ప్రధాన రహదారిలోని పరిస్థితి. ఈ మార్గాల్లో సోమవారం వచ్చిందంటే గ్రామీణ ప్రాంతాల ప్రజలు సంత కోసం వస్తూ ఉంటారు. ఈ సమయంలో రెండు మూడు వాహనాలు వచ్చాయంటే దానికి తోడు బస్సు వచ్చిందంటే చాలు దాదాపు అరగంట పాటు ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడుతుంది. దీంతో ప్రజలు భయంతో రోడ్డు దాటాల్సిన పరిస్థితి ఏర్పడింది. త్వరగా రోడ్డు వెడల్పు కార్యక్రమం నిర్వహిస్తే ట్రాఫిక్ సమస్య తీరుతుందని ప్రజలు అంటున్నారు. అధికారులకు ఈ సమస్య కనిపించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# ఫిర్యాదు దారులకు చట్టపరిధిలో న్యాయం చేయండి

**- అదనపు ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు**

**కడప జులై 28:-** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని అదనపు ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు సోమవారం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం ) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజలతో అదనపు ఎస్పీ మాట్లాడి వారి ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు పోలీసు సిబ్బంది ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో డి.టి.సి డీఎస్పీ అబ్దుల్ కరీం, మహిళా పి.ఎస్ డి.ఎస్పీ బాలస్వామి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే నవ సమాజ నిర్మాతలు

**• డైట్ ప్రిన్సిపల్ అజయ్ కుమార్ బాబు**

**రాయచోటి జులై 28:-** ఉపాధ్యాయులే సమాజ నిర్మాణానికి మూలస్తంభాలని డైట్ ప్రిన్సిపల్ అజయ్ కుమార్ బాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని అర్చన కళాశాలలో ఈనెల 28 నుండి 31 వరకు పాఠశాల నాయకత్వ లక్షణాలపై నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ తరగతుల ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రతీ ఉపాధ్యాయుడు ఉత్తమ బోధకుడిగా ఎదిగితేనే విద్యార్థులు విజేతలుగా మారతారని తెలిపారు. ఉపాధ్యాయులు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన బోధనా పద్ధతులను అవలంబించాలని సూచించారు. ఉపాధ్యాయులు నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ విద్యార్థులకు ఉత్తమ విద్య అందించాలన్నారు.



అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన మరొక ముఖ్యఅతిథి డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ప్రభావితం చేసే వారందరూ లీడర్లేనని అన్నారు. విద్యార్థుల జీవితాలకు వెలుగుల నింపేలా, వారికి సరైన మార్గ నిర్దేశనం చేసేలా ఉపాధ్యాయులు తమ పనితీరును మెరుగుపరచుకోవాలన్నారు. అనంతరం అర్చనా కళాశాల డైరెక్టర్ పాపిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల శిక్షణ సజావుగా కొనసాగడానికి అవసరమైన అన్ని వసతులను సమకూర్చడం జరిగిందన్నారు. అనంతరం సమగ్ర శిక్ష ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ జనార్ధన్ మాట్లాడుతూ శిక్షణను సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ షమీముల్లా, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు వీరాంజనేయులు, డైట్ లెక్చరర్ కరిముల్లా, శిక్షణ ఇచ్చే మాస్టర్ ఫెసిలిటేటర్స్, జిల్లాలోని 280 మంది ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సెయిల్ ఆధ్వర్యంలోనే కడప ఉక్కు పరిశ్రమ ప్రారంభించాలి: ఏఐఎస్ఎ

**అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి: ఏఐఎస్ఎ**

**కడప జూలై 28:-** కడప నగరంలోని కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తూ విలేకరులతో ఏఐఎస్ఏ కడప జిల్లా నాయకులు ప్రసన్న అనిల్ కుమార్ మాట్లాడుతూ నాడు జరిగిన రాష్ట్ర విభజన సందర్భంలో రాష్ట్రానికి ప్రత్యేక హెూదా రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ కడప ఉక్కు పరిశ్రమను సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని చెప్పి నేటికీ ఏళ్లు గడుస్తున్నాయని అయితే కడప ఉక్కు పరిశ్రమ సెయిల్ ఆధ్వర్యంలో పూర్తయితే ప్రత్యక్షంగా పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని నేడు రాయలసీమలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులు హైదరాబాద్ బెంగళూరు వంటి నగరాల్లో పదికి పది ఐదు వేలకు ఉద్యోగాలు చేసుకుంటున్నారని మరికొందరు కువైట్ గల్ఫ్ వంటి దేశాలకు వెళ్లి బానిసలుగా పనులు చేయాల్సి వస్తుందని వీటన్నిటికీ విముక్తి సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ నిర్మాణమే అని అఖిలభారత విద్యార్థి అసోసియేషన్ ఏఐఎస్ఏ కడప జిల్లా నాయకులు బి.అనిల్ బి, ప్రసన్న కుమార్ లు అన్నారుఈ సందర్భంగా కడప కలెక్టరేట్ దగ్గర నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం అయినటువంటి కడప జిల్లాలో కరువు విలయతాండవం చేస్తుందని ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక యువతి యువకులు అల్లాడిపోతున్నారని అయితే వీరికి వరంలా ఉన్నటువంటి ఉక్కు పరిశ్రమ నేటికి పాలకులు ప్రారంభించకపోవడం దుర్మార్గంగా భావిస్తున్నారు ఉక్కు పరిశ్రమ సెయిల్ ఆధ్వర్యంలో పూర్తయితే ప్రత్యక్షంగా పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని అయితే పాలకులు మారే కొద్ది శంకుస్థాపనకే పరిమితమైందని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు రెండుసార్లు శంకుస్థాపన చేశారని కానీ పరిశ్రమ పనులు ప్రారంభించలేదని నేడు కూటమి ప్రభుత్వం పది రోజుల్లోనే ఉక్కు పరిశ్రమ పనులు మొదలు పెడతామని కడప మహానాడులో చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చి రెండు నెలలు కూడా పూర్తి అయిందని అయితే ఉక్కు పరిశ్రమ ఎటువంటి ప్రైవేట్ సంస్థలతో కాకుండా సెయిల్ ఆధ్వర్యంలోనే ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా కడప జిల్లాలో కుప్పలు తెప్పలుగా వీధి వీధికి పుట్టగొడుగుల్లా ప్రైవేటు విద్యాసంస్థలు పుట్టుకొస్తు న్నాయని చాలా విద్యాసంస్థలు పర్మిషన్ లేకుండా నడుస్తున్నాయని అయితే ఇందులో ప్రధానంగా మెటీరియల్ పేరుతో పేరెంట్స్ దగ్గర లక్షలాది రూపాయల వసూలు చేస్తున్నారని ఐఐటి జేఈఈ అంటూ తల్లిదండ్రులను మభ్యపెడుతూ ఫీజుల వసూలు ధ్యేయంగా పెట్టుకొని నడుపుతున్నారని టై బెల్టుల పేరుతో కూడా డబ్బులు వసూలు చేస్తున్నారని స్కూల్ క్యాంపస్ లో పుస్తకాలు అమ్మ కూడదని ఒకపక్క ప్రభుత్వం చెప్తుంటే ప్రభుత్వం చెప్పిన మాటను పక్కనపెట్టి వేలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని వీటి పైన అఖిల భారత విద్యార్థి అసోసియేషన్ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు అలాగే సరైన వస్తువులు లేకుండా ప్రభుత్వ గుర్తింపు లేనటువంటి విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేయాలని లేనివిధంగా ప్రత్యక్ష దాడులు కైనా సిద్ధమని తెలిపారు ఏఐఎస్ఎ జిల్లా నాయకులు శంకర్ విష్ణు గణేష్ చందు రవి పాల్గొన్నారు




# గండికోటను సందర్శించిన ఆంధ్ర రాష్ట్ర 20 సూత్రాల కార్యక్రమాల అమలు: ఛైర్మెన్ లంకా దినకర్

**కడప జులై 28:-** కడప జిల్లాలోని గండికోటను సందర్శించిన అనంతరం ఆంధ్ర రాష్ట్ర 20 సూత్రాల కార్య క్రమాల అమలు ఛైర్మెన్ లంకా దినకర్ టూరిజం మరియు రెవిన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాధవరాయ దేవాలయం, గండికోట నిర్మాణంలో పెమ్మసాని వారి చరిత్ర మరువలేనిదని, అత్యంత సుందర వైభవాన్ని అద్భుత శిలా నైపుణ్యం ఇక్కడ ప్రతిబింబిస్తుందని తెలిపారు. గండికోట గత వైభవ సౌందర్య దృశ్యాలను ప్రత్యక్షంగా చూడటం జరిగిందని, గండికోటను అంతర్జాతీయ మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. పర్యాటకులకు వసతి సౌకర్యాలు, రాకపోకల రవాణా సౌకర్యాలు, వీక్షణయోగ్య ప్రాంతాలకు రహదారుల అభివృద్ధి అవసరమని తెలిపారు. పర్యాటకులు గత సౌందర్య జ్ఞాపకాలను ఆస్వాదించేందుకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి మ్యూజికల్స్,



సాంప్రదాయ వస్తువులు ప్రదర్శించాలని, మినీ థియేటర్ ఏర్పాటు చేసి తెలుగు భాష గొప్పదనాన్ని, అన్నమాచార్య వంటి మహా కవుల గ్రంథాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. పర్యాటక శాఖ ఏర్పాటు చేయబోతున్న సమాచార భవనం ద్వారా పర్యాటకులకు వివరాలు తెలియజేయడానికి బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.77.92 కోట్లు (SASCI - రాష్ట్రాలకు మూలధన వ్యయం కోసం ప్రత్యేక సహాయం) నిధుల వినియోగం ద్వారా పర్యాటక ప్రదేశాల అభివృద్ధి మరియు పర్యాటకులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాల కల్పన కోసం సూచనలు చేశారు. ఇక్కడ పర్యాటక రంగ అభివృద్ధి కోసం 1100 ఎకరాల భూమిని రెవిన్యూ శాఖ పర్యాటక శాఖకు అప్పగించగా, 50 ఎకరాల భూమిని ఒబెరాయ్ హెూటల్స్ కు కేటాయించారని తెలిపారు. అడ్వెంచర్ ట్రెకింగ్ తదితర సౌకర్యాలపై అధికారులతో సమీక్ష జరిగింది. ప్రస్తుతం నెలకు సగటున 20,000 మంది పర్యాటకులు గండికోటకు వస్తున్నారని, సరైన ప్రమాణాలతో సౌకర్యాలు కల్పిస్తే నెలకు కనీసం లక్ష మంది పర్యాటకులను ఆకర్షించవచ్చని తెలిపారు. తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రాష్ట్ర స్థూల ఉత్పత్తి అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూరిజం మరియు రెవిన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు గుర్తింపు కార్డులతో పాటు షరతులు లేని బ్యాంకు రుణాలు మంజూరు చేయాలి

**దేవనకొండ జులై 28:-** కౌలు రైతులకు గుర్తింపు కార్డులతో పాటు బ్యాంకుల్లో షరతులు లేని రుణాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకెఎస్) మండల అధ్యక్షులు ఎర్రగోటి. కండప్ప, సిపిఐ మండల సహాయ కార్యదర్శి సి. బజారి లు డిమాండ్ చేశారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకెఎస్) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపు లో భాగంగా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు ఇవ్వాలని కోరుతూ మండలంలోని దేవనకొండ, నల్లచెలిమల, వెలమకూరు, కరివేముల, కుంకనూరు,పి. కోటకొండ సచివాలయాల్లో ఆందోళన నిర్వహించి, ఆయా కార్యదర్శులకు వినతి పత్రాలు సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడచిన కూడా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు ఇవ్వటంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని ఆరోపించారు. కౌలు రైతులు ఆర్థికంగా ఇబ్బందులు



పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం త్వరగా గ్రామ సభ లు ఏర్పాటు చేసి షరతులు లేకుండా గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు అందజేయాలని వారు కోరారు. అదేవిధంగా కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం, పీఎం కిసాన్ పథకం డబ్బులు జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ రెండు నెలల గడిచిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం కిసాన్ డబ్బులు, అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయలేదని, ఇప్పటికైనా రైతుల బ్యాంక్ ఖాతాలో జమ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నల్లచెలిమల శాఖ కార్యదర్శి సి.ఎర్రిస్వామి,కరివేముల శాఖ కార్యదర్శి సి.నరసింహులు, సీపీఐ మండల నాయకులు కృష్ణ, రవికుమార్, భూపేష్,రామంజి, నరేష్, శ్రీనివాసులు,మధు తదితర రైతులు పాల్గొన్నారు.ఖ

# నేడు ప్రజలకు అందుబాటులో మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి జూలై 28:-** రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నేడు ఉదయం 9:00 గం.ల నుండి సాయంత్రం 6:00 గం.ల వరకు ప్రజలకు మంత్రివర్యులు వారి క్యాంపు కార్యాలయం నందు అందుబాటులో ఉంటారని ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని మంత్రి కార్యాలయం వారు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు

# టిడిపి నాయకులు ఆర్థిక సహాయం



**బొమ్మనహాల్ జూలై 28:-** మండల పరిధిలోని, గోవిందవాడ గ్రామం,ఐదు వార్డు మెంబర్, యగ్గడి, వెంకటేశ్ తండ్రి చందవంద్రి (85) అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ,మృతి చెందారు, విషయం తెలుసుకున్న,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, సోమనాథ్ గౌడ్,మాజీ ఎంపిటిసి. కావలి వేమన్న,యస్.జి,వన్నూరు స్వామి,సుంకన్న, చెవుల.వన్నూరు స్వామి,ఐ టీడీపి మండల కన్వీనర్, పోట్ కుమార్, యువ నాయకులు, భంగి లోకేష్,డీలర్ నటరాజు, గంగాధర,గురుస్వామి, మునిస్వామి, గంగరాజు, అందరూ కలసి మృతిదేహానికి,పూలమాల వేసి నివాళులు అర్పిస్తు, అంత్య క్రియలు కోసం 5000 రూ,అందజేస్తూ, కుటుంబ సభ్యులకు, భరోసా ఇచ్చారు, బసవరాజు,హనుమంత,సంజప్ప, వన్నూరు స్వామి, తిప్పేస్వామి, యన్నప్ప,శివన్న, ఓబులేసు, రమేష్, గోపాల్, తదితర అన్నదమ్ములు, బంధుమిత్రులు, పాల్గొన్నారు,

# దళితులు అంటే విద్యుత్ శాఖ అధికారులకు చిన్న చూపా!?



**ఉరవకొండ జూలై 28:-** మండల పరిధిలోని పెద్దముష్టూరు ఎస్సీ కాలనీలో అదుగున అంధకారం నెలకొందని విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు పృథ్వీ ఆరోపించారు. ఎస్సీ కాలనీలో 100 కుటుంబాలు ఉన్నాయి. కాలనీలో వీధి దీపాలు వెలగవు. విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా కాలని మొత్తం అధికారంలో మగ్గుతోంది. రాత్రిపూట కాలనీలో విష కీటకాలు సర్పాలు సంచరిస్తున్నాయి. ఏదైనా అనుకోని ప్రమాదం సంభవిస్తే అందుకు విద్యుత్ శాఖ అధికారులదే బాధ్యత అని దళితులు పృథ్వీ హెచ్చరించారు. మారిన కంప్యూటర్ కాలంలో కూడా దళితులకు కరెంటు కష్టాలు తప్పవా అని విద్యార్థి సం ఘం నేత పృథ్వీ ఆందోళన వ్యక్తం చేశారు. వృద్ధులు వికలాం గులు చిన్నపిల్లలు రాత్రిపూట బయటకు చీకట్లో రాలేకపోతు న్నా రు. అధికారులు స్పందించి విద్యుత్ పునరుద్ధరణ చర్యలు చేప ట్టాలనివిద్యుత్ శాఖఉన్నతాధికారులను పృథ్వీ డిమాండ్ చేశారు.

# పేకాటరాయిల్లు అరెస్టు

**తొండూరు జూలై 28:-** మండల పరిధిలోని కోరవాని పల్లె గ్రామంలో సోమవారం జూదం ఆడుతుండగా తమకు తెలిసిన సమాచారం ప్రకారం పోలీసు వారు అక్కడికి వెళ్లి చూడగా జూదం ఆడుతున్న ఐదుగురుజూదరులను పట్టుకున్న కున్నామని ఎస్సై ఘన మద్దిలేటి తెలియజేశారు. ఎస్సై మరియు కానిస్టేబుళ్లు వారి వద్ద నుంచి పేకాట ముక్కలను 7500 నగదును స్వాధీనం చేసుకొని వారిని పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చామని తెలియజేయడం జరిగింది. ఎస్ఐ ని వివరణ కోరగా వారి వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయటం జరిగిందని వారు తెలియజేశారు

# ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు డిఏ, ఐఆర్ వెంటనే ప్రకటించాలి

- ఎపిటిఎఫ్ రాష్ట్రఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి



**ప్రొద్దుటూరు జులై 28:-** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు సంబందించి కరువు భత్యం 30% శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.శ్యాంసుందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక ఎపిటిఎఫ్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 జనవరి నుంచి జులై 2025 వరకు నాలుగు విడతల కరువు భత్యం ప్రకటించాల్సి వుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మూడు విడతల కరువు భత్యం ఇప్పటికే ప్రకటించిందని, రాష్ట్రప్రభుత్వం కనీసం ఒక్క డిఏ కూడా ప్రకటించలేదన్నారు. 2023 జులై నుంచి 12వ పిఆర్సీ అమలులోకి రావాల్సివున్నప్పటికి అధికారం లోకి వచ్చి ఏడాది పూర్తయినా కనీసం 12వ పిఆర్సీ కమీషన్ ను కూడా నియమించలేదన్నారు. పిఆర్సీ కమీషన్ ను నియమించి వెంటనే 30% శాతం మధ్యంతర బృతిని ప్రకటించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్లకు రావాల్సిన 11వ పిఆర్సీ బకాయిలను, కరువుబత్యం బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. సిపియస్ ఉద్యోగులకు పెన్షనర్లకు కరువు భత్యం బకాయిలను నగదు రూపంలో చెల్లించాలన్నారు. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు చెల్లించాల్సిన దాదాపు ఇరవై వేల కోట్ల రూపాయల బకాయిలను ఎప్పుడు ఏవిదంగా చెల్లిస్తారో స్పష్టం చేయాలన్నారు. సరెండరు లీవు బిల్లులు ట్రెజరీలకు సమర్పించి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు చెల్లించలేదన్నారు. పి4 లో భాగంగా ప్రధానోపాధ్యాయులను 5 కుటుంబాలను, ఉపాధ్యాయులను 2 కుటుంబాలను దత్తత తీసుకోవాలని విద్యాశాఖాధికారులు ఒత్తిడి చేయడం సరికాదని, ఈ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. టీచర్లను బోధనేతర కార్యక్రమాల నుంచి మినహాయించి బోధనకు మాత్రమే పరిమితం చేయాలన్నారు. టీచర్ల ఉమ్మడి సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించాలన్నారు.ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ నాగరాజు, జిల్లా కౌన్సిలర్లు సుబ్బారెడ్డి, క్రిష్ణయ్య, అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమతోనే యువత అభివృద్ధి

- గొర్ల పెంపకం శిక్షణ కేంద్రం ద్వారా యువతకు సబ్సిడీ రుణాలు ఉపాధి అవకాశాలు



**ఓబులవారిపల్లి జులై 28:-** నేటి సమాజంలో యువత అన్ని రంగాల్లో రాణించాలంటే ముఖ్యంగా పాడి పరిశ్రమతో ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుంది సహాయ సంచాలకులు డాక్టర్ రామ సుబ్బారెడ్డి పేర్కొన్నారు సోమవారం మండల పరిధిలోని డి. హుసేనాపురం లో ఉన్న ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ గొర్ల పెంపకం కేంద్రంలో 120 మందికి ట్రైనింగ్ సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఉపసంచాలకులు రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ గొర్ల పెంపకం ఎంతో ఆదాయాన్ని ఇస్తుందని పాడి పరిశ్రమతోనే నేటి యువత అంచలంచులుగా ఆర్థికంగా ఎదగవచ్చునన్నారు అంతే కాకుండా పాల డైరీ గొర్ల పెంపకం వాటి ద్వారా ప్రతి ఎనిమిది నెలలకు ఒకసారి గొర్రెలు ఎదకు రావడం పిల్లలను కనడం అలా చేయడంతో చిన్న పరిశ్రమ రెండు సంవత్సరాలకు దాదాపు 300 పైనే గొర్రె పిల్లలు ఉత్పత్తి అవుతాయని ఈ అవకాశాలను నిరుద్యోగ యువత ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు అంతే కాకుండా పుట్టుక గొర్రెలు పెంపకం జీవన సరళి వాటి పోషణ. షెడ్లు వివరాలు షెడ్డు నిర్మాణం దానా ఎలా తయారు చేసుకోవాలి గడ్డి పెంపకం పొట్టేలు పెంపకం గొర్రెల మంద. ఎలా కాపాడుకోవాలి ఎలా సంరక్షించుకోవాలి వ్యాధులు వచ్చినప్పుడు వాటికి నివారణ చర్యలు మందులు టీకాలు గురించి క్లుప్తంగా వ్యవహరించడం జరిగింది అంతేకాకుండా నంద్యాల జిల్లా ప్యాపిలి మండలంలో ఉన్నటువంటి గొర్రెల పెంపకం కేంద్రంలో అనేక మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించి వారికి ట్రైనింగ్ సర్టిఫికెట్లు కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు ప్రతి నిరుద్యోగ యువకుడు ఈ సబ్సిడీ రుణాలను పొంది ఆర్థికంగా ఎదగాలని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ట్రైనింగ్ సభ్యులకు ఆయన అభ్యసించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ హుస్సేన్ భాష డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి ఎం శ్రీనివాసులురెడ్డి ఎం శ్రీనివాసులు పశుసంవర్ధక శాఖ అధికారులు ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది ట్రైనింగ్ సభ్యులుపాల్గొన్నారు

# స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయకపోతే మరో బషీర్బాగ్ పోరాటం తప్పదు: సీపీఐ




**తొండూరు జులై 28:-** స్మార్ట్ మీటర్ల పేరుతో అంబానీ ,ఆదాని అక్రమార్జనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ వైఖరి ప్రజా వ్యతిరేక విధానం అని స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు ఆరోపించారు అధికారంలో లేనప్పుడు గత ప్రభుత్వం పైన చంద్రబాబు, లోకేష్ స్మార్ట్ మీటర్లను బద్దలు కొట్టండి పిలుపునిచ్చి ఇవాళ మోడీ ప్రభుత్వానికి, అంబానీ, అదానిలకు లొంగిపోయి రాజకీయ అవసరాల కోసం ప్రజల పైన కోట్ల రూపాయల భారాన్ని మోపుతున్నారని. మండిపడ్డారు అదేవిధంగా సేకి ఒప్పందం ద్వారా జగన్ సర్కార్ 1750 కోట్ల రూపాయలు అక్రమాలకు పాల్పడిందని ఆరోపించిన ప్రస్తుత పాలకులు అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం దాటినప్పటికీ ఎలాంటి చర్యలు లేకుండా నిమ్మకు నీరక్కినట్టు వ్యవహరిస్తుందని ఆ అక్రమార్జనపై ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు గత ప్రభుత్వం ట్రూ అప్ చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలను పెంచితే ప్రజలను దోచుకుంటుంది అని ఆరోపించిన ప్రస్తుత పాలకులు అధికారంలోకి వచ్చినా ఈ 13 మాసాలలో విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి ప్రజల పైన దాదాపు 15426 కోట్ల రూపాయల భారాన్ని మోపిందని తెలియజేశారు ఈ ప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే విరమించుకోకపోతే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైదరాబాదు నగరంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా జరిగిన బషీర్బాగ్ పోరాటం వామపక్షాల, ప్రజాసంఘాల, ఆధ్వర్యంలో మరొక్కసారి పునరావృతం అవుతుందని హెచ్చరించారు సమావేశంలో సిపిఐ పులివెందుల ఏరియా నాయకులు ఈశ్వరయ్య, అమీర్, తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వ వైఫల్యం

- ప్రభుత్వంపై కొండంత పెట్టుకుంటే- చేసింది మాత్రం గోరంత
- యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి లక్ష్మీరాజ

**చెన్నూరు జూలై 28:-**,పిఆర్సి బకాయిలు, డిఏ బకాయిలు, ఈ ఎల్ ఎన్కాష్మెంట్ కు సంబంధించి 2002 నుండి పెండింగ్లో ఉన్నాయని వాటన్నింటి నెరవేర్చాలని ఉద్యోగస్తులు కోరినప్పటికీ, కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని చెప్పేది కొండంత చేసేది మాత్రం గోరంత అంటూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ (యుటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ రాజా, మండల అధ్యక్షులు నాగిరెడ్డి, మాజీ రాష్ట్ర కౌన్సిలర్ కౌన్సిలర్ కే. గంగన్న, నాయకులు శివ ప్రసాద్ వసంత ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. వారు ప్రభుత్వ తీరుపై సోమవారం వారు చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ, గత ప్రభుత్వ తీరుకు నిరసనగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పోరాటాలు చేసిన ఫలితంగా నేడు నూతన ప్రభుత్వం ఆవిర్భవించిందని నూతన ప్రభుత్వం ఏర్పాటుకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, ఎంతో దోహదపడ్డారని ఈ విషయాన్ని కూటమి అర్థం చేసుకోవాలని వారు కూటమి ప్రభుత్వానికి గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్య పరంగా, ఉద్యోగ పరంగా అంతా మంచి జరుగుతుందని ఉపాధ్యాయ సమస్యలు సకాలంలో పరిష్కారం అవుతాయని ప్రభుత్వం పై కొండంత ఆశ పెట్టుకున్నా ఉద్యోగులకు ఉపాధ్యాయులకు గోరంత సాయం మాత్రమే లభించిందని వారు అన్నారు.గత ప్రభుత్వం పిఆర్సి బకాయిలు డి ఏ బకాయిలు ఈ ఎల్ ఎన్కాష్మెంట్ కు సంబంధించి 2022 నుంచి పెండింగ్ లో ఉన్నాయని వాటిని చెల్లించటంలో ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. ఎపిజిఎల్ఐ పిఎఫ్ లాంటి ఆర్థిక బకాయిల చెల్లింపులు కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ గత ఒక ప్రభుత్వం వేసిన పిఆర్సి కమిటీ చైర్మన్ రాజీనామా చేయడంతో పిఆర్సి కమిటీ రద్దయిపోయిందని ఈ ప్రభుత్వం పి ఆర్ సి కమిటీ వేయకపోవడం ఐ ఆర్ ప్రకటించకపోవడం బాధాకరమన్నారు.అలాగే ఉపాధ్యాయులకు కమిటేషన్ గ్రాచ్యూటీ తదితర ఆర్థిక బకాయిలన్నింటినీ వెంటనే చెల్లించాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నూతన పిఆర్సి కమిటీ వేస్తుందని సకాలంలో ఐ ఆర్ 29% శాతం ప్రకటిస్తుందని పెండింగ్ డిఏలు చెల్లిస్తుందని రిటైర్మెంట్ అయిన ఉద్యోగులు ఉపాధ్యాయులకు కమిటేషన్ గ్రాచ్యూటీ సకాలంలో చెల్లిస్తుందని ఎన్నో కలలు కన్నా ఉద్యోగులు ఉపాధ్యాయులకు పెన్షనర్లకు తీవ్ర నిరాశ మిగిలిందన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రి ముఖ్యమంత్రి స్పందించి ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పెండింగ్ ఉన్న దాదాపు 25వేల కోట్ల రూపాయలు ఆర్థిక బకాయిలన్నీ చెల్లించాలని ఐ ఆర్ 29% శాతం ప్రకటించాలని పిఆర్సి కమిటీ నియమించాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

# ఓబులవారి పల్లికి సిసి రోడ్లతో మహర్దశ

- 1.70. కోట్ల రూపాయల నిధులతో తారు రోడ్లు పనులు
- పరిశీలిస్తున్న కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి. ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్లు



**ఓబులవారిపల్లి జూలై 28 :-** ఓబులవారిపల్లి మరియు చిన్నవరంపాడు రహదారులకు మహర్దశ తారు రోడ్డు నిర్మాణం పనులు గాను 1.70 కోట్ల రూపాయలతో తారు రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందని కడప కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జి. ముఖరూపానంద రెడ్డి మరియు ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే ఆర్వ శ్రీధర్లు పనులను పర్యవేక్షించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా గుంతల మైలమైన రహదారులకు మహర్దశి వచ్చేలా కూటమి ప్రభుత్వంలో ఎక్కడ ఇబ్బందులు లేకుండా ప్రజల అవసరాలు మేరకు తారు రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందన్నారు అదేవిధంగా. రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఇప్పటికి దాదాపు 100 కోట్లపైనే సీసీ రోడ్లు తారు రోడ్లు గ్రామీణ ప్రాంతాలకు, లింక్ రోడ్లు ఏర్పాటు చేసి ప్రజా అవసరాలు మేరకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని వారు అన్నారు ఎటువంటి సమస్య వచ్చినా ప్రజలు వద్దకే వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పనిచేస్తున్న ప్రభుత్వమని సీఎం చంద్రబాబు సలహాతో ఆయన సహకారాలతో నియోజకవర్గ అభివృద్ధి అంచెలంచులుగా జరుగుతుందన్నారు ఇప్పటికే లక్షలాది రూపాయలు సీఎం రిలీఫ్ నిధులు చెక్కులను కూడా లబ్ధిదారులకు తమ ఇంటి వద్దకే వెళ్లి చెక్కులు పంపిణీ చేయడం ఎంతో శుభ పరిణామం అని.వారు అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు

# చంద్రబాబు బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ: మెట్టు గోవిందరెడ్డి





**బొమ్మనహాల్ జూలై 28:-**మండల పరిధిలోని,ఉద్దేహాళ్ గ్రామంలో,మండల విస్తృత స్థాయి సమావేశానికి సర్పంచులు, మండల కన్వీనర్లు,నాయకులతో కలిసి,రికాలింగ్ చంద్రబాబు బాబు ష్యూరిటీ,మోసం గ్యారెంటీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా,పాల్గొని,QR% కోడ్ను ప్రారంభించిన,రాయదుర్గం నియోజకవర్గం,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త,మెట్టు గోవిందరెడ్డి, ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి,మాట్లాడుతూ, చంద్రబాబు 2019లో దిగిపోయేనాటికి రాష్ట్ర ఖజానాలో రూ.100 కోట్లు మాత్రమే ఉన్నాయి,అయినా అప్పటిలో వైయస్ జగన్,సాకులు చెప్పకుండా హామీలను నెరవేర్చారు కానీ,చంద్రబాబు ప్రజల్ని మోసం చేయాలనే ఉద్దేశంతోనే తప్పుడు వాగ్దానాలు ఇచ్చి,ఇప్పుడు తప్పించుకోవాలని చూస్తున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతాంగానికి జరుగుతున్న మోసాలు,మరియు,మహిళలకు ఉచిత బస్సు,మహిళలకు 18 సంవత్సరాలు,నిండిన తర్వాత ప్రతి నెల 1500 రూపాయలు ఇవ్వలేదు,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వాళ్లకు 50 సంవత్సరాలు నిండిన వారికి ప్రతినెల నాలుగు వేల రూపాయలు పింఛన్ ఇవ్వలేదు, చంద్రబాబు వచ్చాక తమకు రైతు భరోసా కింద ఆర్థిక సాయం అందలేదన్న,రైతులు జగన్ హయాంలో ఏటా రూ.13,500 రైతు భరోసా అందించినట్లు తెలియజేస్తూ,కూటమి వచ్చాక ఒక్క రూపాయి కూడా అన్నదాతలకు ఇవ్వలేదని మెట్టు గోవిందరెడ్డి,మండిపడ్డారు, అదేవిదంగా,రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం,ఉందని,రైతుల తరఫున వైఎస్ జగన్మోహన్రెడ్డి చేస్తున్న పోరాటాలను,రైతులకు వైసీపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్, రామాంజినేయులు,వైస్ ఎంపీపీ రమేశ్,సీనియర్ నాయకులు, వేంకటపతి రెడ్డి,యం.సీ.ఏచ్, రాజకుమార్,యల్.లోకేష్,సత్తెన్న, కృష్ణ,కోటిరెడ్డి,బసప్ప,పరమెస్వర, వన్నురుస్వామి, అన్ని గ్రామాల సర్పంచ్లు,ఎంపీటీసీలు,నాయకులు అభిమాన,కార్యకర్తలు,యువకులు, పాల్గొన్నారు,

# అంబేద్కర్ కాలనీలో ఏఈ, విద్యుత్ సిబ్బంది చొరబడి అక్రమంగా విద్యుత్ కట్

- విద్యుత్ చట్టానికి అధికారులు తూట్లు.
- ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్లు ఉచితం
- ముందస్తు నోటీసులు లేకుండా విద్యుత్ కట్ నేరం

**ఉరవకొండ జూలై 28:** - అంబేద్కర్ కాలనీలో విద్యుత్ శాఖ అధికారి, సిబ్బంది ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా విద్యుత్ కట్ చేస్తున్నారని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. పురుషులు లేని సమయంలో ఇళ్లలోకి దూరి ఏకంగా విద్యుత్ సరఫరా కట్ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.సాధారణంగా ముందస్తు నోటీసులు ఇవ్వకుండా విద్యుత్ కట్ చేయడానికి వీలు లేదు. విద్యుత్ చట్టం 2003 లోని సెక్షన్ 56(1) ప్రకారం విద్యుత్ బిల్లులు చెల్లించకపోతే కట్ చేయటానికి వీలు లేదు. ముందు వినియోగదారునికి 15 రోజుల రాతపూర్వకంగా నోటీసు ఇవ్వాలి. నోటీసు లేకుండా విద్యుత్ కట్ చేయడం చట్ట ప్రకారం నేరమే అవుతుంది.అంబేద్కర్ కాలనీలో మొత్తం ఎస్సీ కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. జగత్ జ్యోతి పథకం కింద ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందజేస్తారు. చేనేత కార్మికులకు 200 యూనిట్ల వరకు ఉచితం, మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచితం కాగా, సెలూన్ షాపులు నిర్వహించే



వారికి 200 యూనిట్ల వరకు జగత్ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ అందిస్తారు. ఇక వ్యవసాయ రంగానికి పగటిపుట తొమ్మిది గంటల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తారు.సోమవారం విద్యుత్ శాఖ ఏఈ, సిబ్బంది దళితుల ఇళ్లలోకి అక్రమంగా చొరబడి విద్యుత్ చట్టానికి వ్యతిరేకంగా ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా విద్యుత్ కట్ చేసి దళితులను ఇబ్బందుల పాలు చేస్తున్నారంటూ దళితులు వాపోయారు. 56(1) సెక్షన్ ప్రకారం విద్యుత్ కట్ చేయటం వ్యతిరేక చర్య అని విద్యుత్ శాఖ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ విద్యుత్ దొంగతనం గుర్తించినప్పుడు ఇలాంటి కేసుల్లో నోటీసు లేకుండా కనెక్షన్ కట్ చేసే అధికారం వారికి ఉందన్నారు. విద్యుత్ సరఫరా వల్ల ప్రజలకు ఉద్యోగులకు లేదా ఆస్తి కి ప్రమాదం ఉందని భావించినప్పుడు భద్రతా కారణాల దృష్ట వెంటనే వారు కట్ చేయవచ్చు అని చట్టం చెబుతుంది. మరమ్మత్తు పనుల సందర్భంగా నోటీసు ఇవ్వనవసరం లేదు. విద్యుత్ శాఖ నిబంధనలను ఉల్లంఘిస్తే వినియోగదారుల ఫోరంను ఆశ్రయించవచ్చు అట్లుకానిపక్షంలో లోక్దాలతో ఫిర్యాదు చేసుకోవచ్చని తెలిపారు.అంబేద్కర్ కాలనీలో దళితుల ఇళ్లలోకి అక్రమంగా ప్రవేశించి విద్యుత్ సరఫరా నిలిపివేయటం చట్ట వ్యతిరేక చర్యని వారు పేర్కొన్నారు. దళితుల పట్ల వివక్షత చూపుతూ నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తున్న విద్యుత్ శాఖ పై చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని దళితులు జిల్లా కలెక్టర్ ను ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. బిల్లులు చెల్లించని ప్రభుత్వ సంస్థలు ఉరవకొండలో అనేకాలు ఉన్నాయని వారిపై చర్యలు తీసుకోకుండా కేవలం అంబేద్కర్ కాలనీ వాసులపై దుందుడుకు చర్యలు తప్పవని దళితులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వికసిత భారత్... స్వర్ణాంధ్ర లక్ష్యాల సాకారానికి కృషి చేయాలి

- కేంద్ర రాష్ట్ర పథకాల అమలుకు చిత్తశుద్ధితో పనిచేయాలి
- 20 పాయింట్ ప్రోగ్రామ్ చైర్మన్ లంకా దినకర్
- ఆకాంక్షిత జిల్లాలు, మండలాల కార్యక్రమాల పై జిల్లా సాయి సమీక్ష సమావేశం

**కడప జులై 28 :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆకాంక్షలకు అనుగుణంగా వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాకారానికి కృషి చేయాలని 20 సూత్రాల అమలు కార్యక్రమము చైర్మన్ లంకా దినకరన్ పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో... ఆకాంక్షిత జిల్లాలు, మండలాల కార్యక్రమాలు, కేంద్ర ప్రాయోజిత పథకాలు ప్రాజెక్టుల పురోగతి,మౌలిక సదుపాయాల కల్పనలో 20 సూత్రాల కార్యక్రమాల అమలు తీరుపై వివిధ శాఖల అధికారులతో 20 పాయింట్ ప్రోగ్రామ్ చైర్మన్ లంకా దినకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 20 పాయింట్ ప్రోగ్రామ్ చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ.. "నీతీ ఆయోగ్" ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా వెనుకబడిన జిల్లాలను అభివృద్ధి చేయడానికి 117 ఆకాంక్ష జిల్లాలను ఎంపిక చేసిందన్నారు. మన రాష్ట్రంలో వైఎస్ఆర్ జిల్లా, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం జిల్లాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆయా జిల్లాల్లో సామాజిక స్థాయిని(అభివృద్ధి)... ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ప్రతి మూడు నెలలు, ఆరు నెలలు, సంవత్సరానికి ఒకసారి.. 5




అంశాలకు సంబంధించి.. కీ పారామీటర్ ఇండికేట్ (కెపిఐ) పాయింట్ల ఆధారంగా.. ప్రగతిని లెక్కించడం జరుగుతుందన్నారు. అందులో.. ముఖ్యంగా హెల్త్ అండ్ న్యూట్రిషన్, ఎడ్యుకేషన్ – నైపుణ్యాభివృద్ధి, గృహనిర్మాణం, వ్యవసాయం, పశుపోషణ, మౌలిక సదుపాయాలు ...మొదలైన శాఖల్లో నిర్దేశిత లక్ష్యాలను సాధించడంలో మరింత పురోగతి సాధించాలని సూచించారు. అందుకోసం.. సంబందిత శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. సంతృప్త స్థాయిలో నిర్దేశిత లక్ష్యం మేరకు సాధించిన ప్రగతి ఆధారంగా.. ప్రోత్సాహకాలను కూడా భారీ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆ మేరకు.. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.అన్ని శాఖల పరిధిలో కొరత ఉన్న సౌకర్యాలు, సదుపాయాలు, అవసరాలను ఎప్పటికప్పుడు సంపూర్తి చేయాలన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ ఇన్నోవేటీవ్ గా ఆలోచించాలన్నారు. వినూత్నమైన ఆలోచనలకు నిర్మాణ రూపం ఇచ్చేందుకు ప్రతి శాఖ సంసిద్ధం అవ్వాలని సూచించారు.కేంద్ర ప్రాయోజిత పథకాలు, వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలలో పురోగతిపై సమీక్షించారు.ప్రధానంగా ఆకాంక్షిత జిల్లాల్లో కన్వర్జేన్స్, కో ఆపరేషన్, కాంపిటీటివ్ తరహాలో ముందుకెళ్లి వెనుకబడిన అంశాలపై దృష్టి సారించి పురోగతి సాధించాలన్నారు.అన్ని అంశాల్లో కూడా.. జాతీయ స్థాయిలో జిల్లా మంచి స్థానంలో ముందుకు సాగుతోందన్నారు. జిల్లా అధికారులు, సిబ్బంది సమన్వయంతో వైఎస్ఆర్ జిల్లా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ, రాష్ట్ర పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల సామాజిక–ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడమే లక్ష్యంగా వినూత్న వ్యూహాలతో చురుకైన పాలన సాగించడం వల్ల నిర్ణీత కాలంలోనే ఆకాంక్షిత జిల్లా లక్ష్య సాధన మరింత సులువుగా మారుతుందని తెలిపారుఈ సమావేశంలో సిపిఓ హజరతయ్య, వ్యవసాయ శాఖ జెడి చంద్ర నాయక్, పశు సంవర్ధన శాఖ జేడి శారదమ్మ ,ఆర్డబ్ల్యుయస్ ఈఈ ఏడుకొండలు, ఎల్ డి ఎం.జనార్ధన ,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**జమ్మలమడుగు జూలై 28 :-** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో.. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. రాష్ట్ర ప్రభుత్వ విప్ , జమ్మల మడుగు శాసన సభ్యులు సి.ఆదినారాయణ రెడ్డి,జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పేదలకు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 1వ తేదీన.. జమ్మలమడుగు నియోజకవర్గ కేంద్రానికి రానున్నారన్నారు. అందులో భాగంగా జమ్మలమడుగు మండలంలోని గూడెం చెరువు గ్రామంలో పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేస్తారన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ దారుల కుటుంబ ఆర్థిక స్థితిగతులపై ఇంటరాక్షన్ ఉంటుందన్నారు. కాగా ముఖ్యమంత్రి పాల్గొనే అన్ని కార్యక్రమాలకు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పాటించేలా సంబందిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు




కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలనన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ నెల 31 వ తేదీ సాయంత్రం నాటికి ముఖ్య మంత్రి పర్యటన కు సంబంధించిన అన్నిఏర్పాట్లు పూర్తి చేయాలనన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా విధులు కేటాయించిన అధికారులందరూ.. ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భద్రతా, పార్కింగ్ అంశాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రధానంగా విద్యుత్, రహదారులు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, ఏర్పాట్లతో పాటు పోలీసు, ఫైర్, ఏమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ను కూడా అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు.పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని డివిల్పిఓ ను మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారుముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్, గ్రీవిన్స్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖాధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ విప్ మరియు జమ్మల మడుగు శాసన సభ్యులు మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తేదీ ముఖ్యమంత్రి పర్యటన ను విజయవంతం చేయుటకు జిల్లా అధికారులందరూ కృషి చేయాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు లో భాగంగా పటిష్ఠ బ్యారికేడింగ్ వ్యవస్థను ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు.ఈ సమావేశంలో జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓ లు సాయి శ్రీ, చంద్రమోహన్,చిన్నయ్య, మెప్మా,డీఆర్డీఏ, డ్వామా పీడీలు కిరణ్ కుమార్, రాజ్యలక్ష్మి, అదిశేషారెడ్డి, ఎస్డీసీ లు వెంకటపతి, రంగస్వామి, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, జెడ్పీ సీఈవో ఓబులమ్మ, పోలీసు, ఫైర్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుడి ఈశ్వర్ రెడ్డి వర్ధంతి జయప్రదం చేయండి



**పత్తికొండ జూలై 28:-** వచ్చేనెల 4వ తేదీ పత్తికొండ మాజీ శాసనసభ్యులు ఎర్రగుడి ఈశ్వర్ రెడ్డి వర్ధంతి జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం జరుగు సదస్సును జయప్రదం చేయాలని పత్తికొండ మండలం హొసూరు గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు గంగన్న, సిఐటియు నాయకులు ఎం రవిచంద్ర పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి పండగ



**ప్యాపిలి,జూలై 28:** నాగుల చవితి పండగను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సోమవారం తెల్లవారు జాము నుంచే ఆలయాలకు వెళ్లి పాము పుట్టల్లో పాలు పోసి నాగదేవతకు పూజలు చేశారు. . ఈ సందర్భంగా మహిళలు నాగులకట్ట వద్ద, పోలీస్ స్టేషన్ ఆవరణలో లో ఉన్న పుట్టలో నాగరాజుకి పాలుపోసి నైవేద్యాలు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే దేవుడు నాగరాజు అని మొక్కులు చెల్లించారు. ఆలయలతో పాటు, పుట్టల్లో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం నాగుల చవితి కావడంతో ఉదయం నుంచే భక్తులు పాలు పోయడానికి బారులు తీరడం విశేషం.

## ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరిస్తా..: తహసీల్దార్ నాగమణి




**బేతంచెర్ల జూలై 28:** బేతంచెర్ల మండలం లోని ప్రజల, రైతుల సమస్యలు తన దృష్టికి వస్తే వెంటనే పరిష్కరిస్తానని తహసీల్దార్ నాగమణి అన్నారు. పట్టణం లోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగమణి ఆధ్వర్య ంలో ప్రజా సమస్యల పరిష్కర వేదిక కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ వేదిక లో ప్రజలు, రైతులు తమ సమస్య లతో కూడిన అర్జీ లను ఇచ్చారు.అనంతరం తహసీల్దార్ నాగమణి మాట్లాడుతూ... ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వెంటనే పరిష్కారం చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ ఫజల్ రహమాన్, డి టి మారుతీ, మున్సిపల్ కమిషనర్ హరి ప్రసాద్, ఏ ఓ విజయ కుమార్ రెడ్డి, రూరల్ ఏ ఈ శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ రాజశేఖర్ రెడ్డి ఆయా శాఖ ల అధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చెయ్యడం చట్టరీత్యా నేరం: సిఐ దస్తగిరి బాబు

**రుద్రవరం, జూలై 28:** బాల్య వివాహాలు చేయడం చట్టరితే నేరమని సిరివెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు తెలిపా రు. సోమవారంమండల పరిధిలోని అప్పనపల్లె, గోనంపల్లె గ్రామాలలో తల్లిదండ్రులతో బాలవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని ఆయన తెలిపారు. అలాగే తల్లిదండ్రులు పిల్లలకు కనీస వయస్సు స్త్రీలకు 18 సంవత్సరములు, పురుషులకు 21 సంవత్సరములు పూర్తి అయ్యేవరకు వివాహాలు చేయవద్దన్నారు. అలా చేస్తే చట్టరీత్యా నేరస్తులు అవుతారని ఆయన తెలిపారు. పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని అన్నారు. ఏఎస్ఐలు బాలన్న, రాంభూపాల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు, మహిళా పోలీస్ జయమ్మ ఉన్నారు.

# విలువలతో కూడిన రాజకీయం చేసేందుకే బీటెక్ రవి ప్రయత్నం

● హాజ్ హౌస్ కమిటీ మెంబర్ మహబూబ్ బాషా



**పులివెందుల అర్బన్ జులై 28:-** పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పై విమర్శలు చేస్తున్న వైకాపా నాయకుల అవినీతి చిట్టాను అందరికీ అందిస్తామని, గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివేకాన్ని ఓడించేందుకు చేసిన ప్రయత్నంలో వరప్రసాద్ హస్తం ఉన్నదో లేదో అందరికీ తెలుసునని, విలువలతో కూడిన రాజకీయాన్ని నడిపిందుకే బీటెక్ రవి ప్రయత్నిస్తున్నారని తెలుగుదేశం పార్టీ హజ్ కమిటీ కమిటీ సభ్యుడు మెహబూబ్ భాష, భాస్కర్ రెడ్డి మరియు అమర్ తదితరులు పేర్కొన్నారు. ఇటీవల కాలంలో వైకాపా నాయకులు బీటెక్ రవి పై చేస్తున్నటువంటి అసత్య ఆరోపణలను తిప్పికొడుతూ బీటెక్ రవి సజ్జల రామకృష్ణారెడ్డి ద్వారా వైకాపాలో చేరేందుకు ప్రయత్నించారన్న ఆరోపణల్లో ఎంత మాత్రం నిజం లేదని, ఇదే వరప్రసాద్ తమ సామాజిక వర్గ ప్రజలతో ఆదినారాయణ రెడ్డిని కలిసి చర్చలు జరిపారో లేదో తెలపాలని, వైకాపా ప్రభుత్వ హయాంలో పులివెందులలో మట్కా జూదం ఎంత విచ్చలవిడిగా కొనసాగయో ప్రజలకు తెలుసునని మట్కాలో పులివెందులలో అధినేతగా కొనసాగుతూ పార్టీ ప్రచారాలను ఏం మేరకు ఉపయోగించారు అందరికీ తెలుసునని, రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కార్యకర్తలను ప్రోత్సహించి బూతులలో ఏజెంట్గా కూర్చునేందుకు సన్నద్ధం చేసి ఎక్కడ ఎలాంటి పొరపాటు జరగకుండా పూర్తిస్థాయిలో పనిచేసింది బీటెక్ రవి మాత్రమేనని, లింగాల మండలంలో ఏజెంట్లను దౌర్జన్యంగా బయటికి పంపే పరిస్థితులు నెలకొనగా ధైర్యంగా ముందుకెళ్లి పరిస్థితులను చక్కదిద్దింది బీటెక్ రవి మాత్రమేనని, మహానాడు ఫ్లెక్సీల విషయంలో తమ అధినాయకుల మెప్పు పొందేందుకు చేసిన దౌర్జన్యకాండ కు వీడియోలో సాక్ష్యంగా పోలీసులు కేసులు నమోదు చేయడం జరిగిందని, అల్లర్లు అలజడులు మీరే సృష్టించి ఎదుటి వారిపై నిందలు వేయడం మానుకోవాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో తెదేపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

● ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 104 ఫిర్యాదులు



**కర్నూలు జులై 28:-** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులు మోసపోకండి అని సూచించారు. పోటి పరీక్షల ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయన్నారు. డబ్బులు ఇస్తే ఉద్యోగాలు ఇస్తామని చెప్పే వ్యక్తులను ఎవ్వరిని నమ్మవద్దు, మోసపోవద్దు అని నిరుద్యోగులకు సూచించారు. సోమవారంకర్నూల్ కొత్తపేటలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 104 ఫిర్యాదులు వచ్చాయన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీ హుస్సేన్ పీరా , సీఐ లు పాల్గొన్నారు.

# పంట నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేయండి

● మండల వ్యవసాయ అధికారి :రాజేష్



**ప్యాపిలి, జులై 28:-** పంట నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని మండల వ్యవసాయ అధికారి రాజేష్అన్నారు. సోమవారం మండల కార్యాలయంలోని సమావేశ భవనంలో మండలంలోని రైతు సేవా కేంద్రాల సిబ్బందితో ఏర్పాటుచేసిన సమావేశంలో వ్యవసాయ అధికారి రాజేష్ మాట్లాడుతూ పంట నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రైతు సేవ కేంద్రాల సిబ్బందికి ఆదేశించారు. అలాగే అర్హత ఉండి అన్నదాత సుఖీభవ లిస్టులో పేరు లేని రైతుల వివరాలు తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రతిరోజు రైతు సేవా కేంద్రాలలో అన్నదాత సుఖీభవకు అర్హత సాధించిన లిస్టును కేంద్రాలలో ఉంచాలని రైతు సేవా కేంద్రాల సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు .

# పి-4 కార్యక్రమం నిర్బంధం సరికాదు: యుటిఎఫ్



**కడప జులై 28:-** జీరో పావర్టీ (పి-4) కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థి కుటుంబాలను తప్పనిసరిగా దత్తత తీసుకోవాలంటూ విద్యాశాఖ అధికారులు నిర్బంధం చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు తెలిపారు. సోమవారం సాయంత్రం కడప యుటిఎఫ్ భవన్ నందు జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరిక నిర్మూలన పేరుతో ముఖ్యమంత్రి ప్రారంభించిన ఈ పి-4 కార్యక్రమంలో సంపన్నులు ముందుకు వచ్చి పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలని, అయితే ముఖ్యమంత్రి చేపట్టిన కార్యక్రమానికి పెద్దగా స్పందన రాకపోవడంతో ఇప్పుడు ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులపై నెడుతున్నారని వారు పేర్కొన్నారు. పి-4 విధానంలో భాగంగా ప్రతి ప్రధానోపాధ్యాయుడు కనీసం 5 కుటుంబాలను, ఉపాధ్యాయులు 2 కుటుంబాలను తప్పనిసరిగా దత్తత తీసుకుని ఆన్లైన్ లో రిజిష్టర్ చేయాలని విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులకు లింకులు పంపి రెండు రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయాలని పదే పదే ఒత్తిడి చేయడం, పి-4 రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని అత్యవసరంగా పూర్తి చేయాలంటూ ఉపాధ్యాయులకు తాకిదులు ఇవ్వడం ద్వారా ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి తగదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం గడిచినా ఇప్పటివరకు ఒక్క డిఏ కూడా మంజూరు చేయలేదని, 12వ పిఆర్సి కమీషనర్ ను నియమించలేదని, ఉద్యోగులకు చెల్లించాల్సిన 20వేల కోట్ల బకాయిలు చెల్లించేందుకు రూట్ మ్యాప్ ప్రకటించలేదన్నారు. కనీసం ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై సంఘాలతో చర్చించింది లేదని, ఇటీవల బదిలీలలో సర్దుబాటుకు గురై దాదాపు 2 నెలలుగా జీతాలు పొందలేకపోతున్న ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు ముందుగా పేద కుటుంబాలను దత్తత తీసుకుని ఆదర్శంగానిలవాలని, ఆ తర్వాత మాత్రమే క్రిందిస్థాయి ఉద్యోగులను అడగాలని, కాని ఇప్పటి వరకు ఏ ఒక్కరూ ఏ ఒక్క కుటుంబాన్ని దత్తత తీసుకున్న దాఖలాలు కనబడడం లేదని, కాని ఉద్యోగులు, ఉపాధ్యాయులను పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలని ప్రభుత్వం నిర్బంధించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ప్రభుత్వం పిలుపు ఇచ్చినా ఇవ్వకపోయినా ఉపాధ్యాయుల్లో అనేకమంది పేద విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతున్నారని, ఉపాధ్యాయ సంఘాలు కూడా వరదలు, అగ్ని ప్రమాదాలు, కోవిడ్ వంటి వివిధ సందర్భాలలో ప్రజలకు ప్రభుత్వంకంటే ఎక్కువ సహకారం అందించిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎవరైనా స్వచ్ఛందంగా పి-4 కార్యక్రమంలో భాగస్వాములైతే హర్షిస్తామని అంతే తప్ప విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులపై రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటూ ఒత్తిడి చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని, అయినా ఉపాధ్యాయులపై నిర్బంధం చేస్తే పి4 కార్యక్రమాన్ని బహిష్కరించాలంటూ పిలుపు ఇవ్వడానికి వెనుకాడమని తెలిపారు. కార్యక్రమంలో ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శులు సివి రమణ, ఏజాస్ అహమ్మద్ నాయకులు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నన్ను రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పించడానికి మంచి అవకాశం

● మున్సిపల్ చైర్మన్ వి వరప్రసాద్

**పులివెందుల అర్బన్ జులై 28:-** సోమవారం హజ్ హౌస్ కమిటీ మెంబర్ మహబూబ్ బాషా నాపై చేసిన వాఖ్యలను నిరూపించి నేను వైసీపీ కోవర్ట్ అని నిరూపించి నన్ను శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పించడానికి పులివెందుల తెలుగుదేశం నాయకులకు మంచి అవకాశమని మున్సిపల్ చైర్మన్ వి వరప్రసాద్ తెలిపారు. ముద్దనూరు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆదినారాయణ రెడ్డిని కలిసిన మాట వాస్తవమేనని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఈ సందర్భంగా ఆయన విలేకరులతో సోమవారం మాట్లాడుతూ నేను గతంలో వడ్డెర సంఘ చైర్మన్ గా ఉన్నానని, వడ్డెర్లకు లోన్లు ఇప్పిస్తానని టిడిపి నాయకుడు మల్లికార్జున్ రెడ్డి చెప్తే ఆదినారాయణ రెడ్డిని కలిశానని, కేవలం వడ్డెర కులస్తుల కోసమే ఆదినారాయణ రెడ్డి కలిసి అడగడం జరిగిందన్నారు. కానీ నన్ను అక్కడ ఆదినారాయణ రెడ్డి పార్టీలో చేరాలని అడిగిన మాట కూడా వాస్తవమే అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా వైయస్ కుటుంబాన్ని నమ్ముకొని ఉన్నానని పార్టీ మారే ప్రసక్తి లేదని చెప్పడం జరిగిందన్నారు. ఆయన లోల్లీ పిచ్చిది లేదు మా కులస్తుల తీసుకున్న లేదే అన్నారు. హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబాషా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో నేను డబ్బులు తీసుకున్నట్లు నువ్వు నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధమన్నారు. లేనిపోని అబండాలు వేసి విలువలు లేని రాజకీయం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. మా బంధువులకు ఆరోగ్యం బాగాలేదని డబ్బులు అడిగినట్లు నువ్వు అన్నావు ఎక్కడ అడిగాను ఎవరిని అడిగానో నిరూపించాలన్నారు. దీన్ని కూడా ఎక్కడికైనా వచ్చేందుకు నేను సిద్ధమన్నారు. కొన్ని సంవత్సరాల నుండి క్రమశిక్షణ గల నాయకునిగా వైఎస్ కుటుంబం దగ్గర ఉన్న అన్నారు. ఈ విషయాలను చూపిస్తే నేను రాజకీయ సన్యాసం చేసేందుకు సిద్ధంగా ఉన్న అన్నారు. నువ్వేవైకాపా పార్టీలకు వస్తానని మా కార్యకర్తలతో చెప్పడం జరిగిందన్నారు. నన్ను ఎన్నో ప్రలాభాలకు టిడిపి నాయకులు గురిచేసిన కూడా నేను లొంగకుండా వైయస్ వివేకానంద రెడ్డికి ఓటు వేసినా అన్నారు. నేను బీటెక్ రవికి ఓటు వేసినట్టు నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధమన్నారు. రెండు కోట్లు డబ్బు, 20 కోట్లు వర్కులు, డైరెక్టర్ పదవి, గన్మెన్ ఇస్తానని ప్రలోభాలకు గురిచేసిన నేను ఒప్పుకోలేదన్నారు. నామీద మీరు ఎంత బురద చదివినా కూడా, ఎన్ని కేసులు పెట్టినా కూడా పార్టీ వదిలే పరిస్థితి లేదన్నారు.



నా జీవితంలో వైయస్ అవినాష్ రెడ్డిని చెడ్డగా మాట్లాడినట్టు నిరూపిస్తే పార్టీకి రాజీనామా చేస్తా అన్నారు. కరోనాటైంలో దాదాపు 15 లక్షల రూపాయలు ఖర్చుపెట్టడం జరిగిందన్నారు. వైయస్ కుటుంబం ను వదిలే ప్రసక్తే లేదన్నారు. కాణిపాకం విఘ్నేశ్వరం దగ్గర, వెంకటేశ్వర స్వామి దగ్గర ప్రమాణం చేసేందుకు నేను సిద్ధంగా ఉన్నాను అన్నారు. మీకు దమ్ము ధైర్యం ఉంటే నిరూపించాలన్నారు. టిడిపి నాయకులు మాట్లాడేటప్పుడు నిజానిజాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. టిడిపి నాయకులు వైకాపాలకు వస్తామని కోవట్లను పంపించడం జరిగిందన్నారు. టైం వచ్చినప్పుడు వారి పేర్లను కూడా బయట పెట్టడం జరుగుతుందన్నారు. పివిఎల్ సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

# పేదరిక నిర్మూలన కోసమే పి 4 విధానం అమలు

● పి 4 విధానంలో భాగస్వాములు కండి. జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

**కర్నూలు జులై 28:-** పేదరిక నిర్మూలన కోసమే రాష్ట్ర ప్రభుత్వం పి 4 విధానం అమలు చేస్తోందని, పేదలను ఆదుకునేందుకు పి 4 విధానం లో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో పి4 విధానం అమలు పై విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, వైద్యులు, కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులు,స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు తదితరులతో భాగస్వామ్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో అవసరం లో ఉన్న వారికి సాయం చేయడం పుణ్య కార్యం అని, ఈ అవకాశం పి 4 విధానం ద్వారా లభిస్తోందని పేర్కొన్నారు. మనం అందరం ఎప్పుడో ఒకప్పుడు సాయం పొందినవారయి ఉంటామని కలెక్టర్ గుర్తు చేశారు. మనం చేసే చిన్న సాయం అవసరం లో ఉన్న కుటుంబానికి ఎంతో ఆసరా ఇస్తుందని, సమాజంలో సాయం చేయగలిగిన సామర్థ్యం ఉన్నవారు మానవతా కోణంలో ముందుకు రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పేదరికం నిర్మూలించడమే పి4 పాలసీ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. పి 4 కార్యక్రమాన్ని మార్చి 30వ తేదీన ముఖ్యమంత్రి ప్రారంభించారని, జరిగిందని, ఆగస్టు 15 వ తేదీ లోపు రాష్ట్రంలో 15 లక్షల మంది బంగారు కుటుంబాల దత్తతను లక్ష్యంగా నిర్ణయించారని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామంలో కనీసం తినడానికి తిండి కూడా లేని వారు, ఆర్థికంగా, ఆరోగ్య పరంగా, విద్య పరంగా వెనుకబడిన కుటుంబాలను జిల్లాలో సర్వే చేసి 64 వేల కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. బంగారు కుటుంబాలను అభివృద్ధి చేసే వారిని మార్గదర్శులుగా పేర్కొనడం జరుగుతోందని, ఇప్పటి వరకు 22 వేల కుటుంబాలను దత్తత తీసుకునేందుకు మార్గదర్శులుగా ముందుకు వచ్చారన్నారు. మిగిలిన కుటుంబాలను దత్తత తీసుకునేందుకు మార్గదర్శులుగా ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకోవడం అంటే ఆర్థికంగానే సాయం చేయక్కర్లేదు అని, ఆ కుటుంబంలో ఉన్న వారికి నైపుణ్య సామర్థ్యాల ను పెంపొందించడం, భవిష్యత్ అవసరాలు ఎంచుకోవడం లాంటి అంశాల్లో కూడా సాయం చేయవచ్చని కలెక్టర్ వివరించారు. ఇప్పటికే పలువురు మార్గదర్శులుగా భాగస్వాములయ్యారని, వారిని అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో జిల్లాలో పేదరిక నిర్మూలన కోసం ముందుకు రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పి4 పాలసీ కి సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే కలెక్టరేట్ లోని సిపిఓ కార్యాలయం లో 9440758201, 9441174933, 8125367303 నెంబర్లను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా మండలాలలో ఎంపీడీవోలను సంప్రదించవచ్చని, పి 4 మార్గదర్శిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే https://zeropovertyp4.ap.gov.in%/ వెబ్సైట్ పోర్టల్ ను ఓపెన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ ఇది మంచి కార్యక్రమమని, పేదలను ఆదుకునేందుకు తమ వంతు సాయం చేస్తామని తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా .బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ , సిపిఓ హిమ ప్రభాకర్ రాజు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీ ఓ భరత్ నాయక్, విద్యావేత్తలు, పారిశ్రామిక వేత్తలు, వైద్యులు, స్వచ్ఛంద సేవా సంస్థలు పాల్గొన్నారు.





# పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అపహాస్యం

వారం రోజులుగా పార్లమెంటులో ప్రతిష్ఠంభన కొనసాగుతూనే ఉంది. సమస్యలపై చర్చించాలన్న ఆసక్తి అధికార విపక్షాలకు లేకుండా పోయింది. సభ ప్రారంభం కాగానే గోడవ చేయడం విపక్షాల వంతు అయితే వాయిదా వేయడం స్పీకర్ విధిగా మారింది. సోమవారం ఉద్యం కూడా ఇదే తరహాలో మధ్యాహ్నానికి సభ వాయిదా పడింది. దీనిబదులు సమస్యలు ముందుకు వేసుకుని ఏరోజు ఏది చర్చించాలన్నది నిర్ణయం తీసుకోవచ్చు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ రూపాల్లో చర్చించేందుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోవాలి. కానీ ప్రతిష్టంభనతో సాధించేదేమీ లేదని ఇరు పక్షాలు కూడా గుర్తించాలి. ఇప్పుడు వర్షాకాల సమావేశాలు సైతం ఒక్కటంటే ఒక్క సమస్యపై చర్చించడం లేదు. ఈనెల 21న పార్లమెంట్ సమావేశాలు మొదలయ్యాయి. నేటికీ ఒక్క సమస్యపైనా చర్చలేదు. చర్చకు సిద్ధమని అధికార పక్షం చెబుతున్నా.. విపక్షాలకు మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. భారతదేశం, ప్రజాస్వామ్యం గురించి గొప్పలు చెప్పడం మనకు బాగా అలవాటయ్యింది. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పార్లమెంట్ అధికారంలో ఉన్న ఒకరిద్దరు నేతల కనుసన్నల్లో సాగుతున్నాయి. ఎందుకిలా అన్న ఆలోచన కూడా చేయడం లేదు. ఇదేదో అధికార,విపక్షాల సమస్యగా చూస్తున్నారు. ఇక్కడ 140కోట్ల ప్రజలంతా ఆందోళనలతో ఉన్నా పట్టించుకోవం లేదు. వరదలతో దేశం మునుగుతున్నా చర్చించడం లేదు. భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మేడిపండు చందంగా మారిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. వ్యక్తిస్వామ్యం, నిరంకుశత్వం ప్రబలిపోతోంది. పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రజల సమస్యల పై చర్చ జరగడం లేదు. అధికార విపక్షాలు కలసి ఇదేదో తమ సొంత జాగీరుగా భావించి.. సమావేశాలను నడుపుకుంటున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఇదే తంతు సాగుతోంది. బిజెపి అధికారం చేపట్టిన తరవాత అసలు సమస్యలపై చర్చ అన్నది మరచిపోయారు. సమస్య ఏదైనా పార్లమెంటులో చర్చకు రావడం లేదు. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీల్లో ఇదే పద్ధతి సాగుతోంది. రాష్ట్రాల్లో కూడా అధికార పార్టీ నేతలు చర్చలకు అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే చట్టసభల్లో చర్చించకుండానే చట్టాలు వస్తున్నాయి. చట్టసభల్లోచర్చించకుండా సమస్యలను దాట వేస్తున్నారు. ఎందుకిలా చేస్తున్నామన్న ఆలోచనచేయడం లేదు. రాబోయే తరాలకు ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారో చెప్పడం లేదు. అధికార, విపక్షాలు తమ రాజకీయ ఎజెండాతో పనిచేయడం వల్లనే ఇలా జరుగుతోంది. ఇలా ఒక్క సమస్యపైనా చర్చించకుండా కాలం గడిపేస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ధరలు, జీఎస్టీ పెంపు, వరదలు, నిరుద్యోగం లాంటి అంశాలపై చర్చించి జవాబివ్వా లని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రతిపక్షాలు ప్రవేశ పెడుతున్న వాయిదా తీర్మానాలను సభాపతులు బుట్టదాఖలు చేస్తున్నారు. కనీసం సభావ్యవహారాల కమిటీ సమావేశాల్లో కూడా కీలక అంశాలపై చర్చకు సమయాన్ని కేటాయించేందుకు ప్రభుత్వం మనస్ఫూర్తిగా ముందుకు రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పుడల్లా ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశంపై చర్చించడానికి తాము సిద్ధమని ప్రధాని మోడీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించడం ఆనవాయితీగా మారింది. తొలిరోజు ప్రధాని మోడీ కూడా సభ సజావుగా సాగాలని, ఈ సమావేశాలకు ప్రాధాన్యం ఉందని అంటున్నారు. అయితే పార్లమెంట్ సమావేశమైన తర్వాత అలాంటి సుహృద్భావ వాతావరణం మాత్రం కనపడడం లేదు. నిజంగా ఎందుకు ఇలా చేస్తున్నారో బిజెపి అగ్రనేతలు చెప్పాలి. ఎందరో కొత్త సభ్యులు పార్లమెంట్ గడప తొక్కారు. వారికి రూల్స్ కూడా తెలియకుండానే సమావేశాలు వాయిదా పడుతున్నాయి. ఈ తరహా జరుగుతున్న సమావేశాలతో ప్రజలకు ఏం సమాధానం చెబుతారో చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు జరిగినప్పుడల్లా అసలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎక్కడుందన్న అనుమానం కలుగుతుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై వారం రోజులైనప్పటికీ ఒక్కరోజు కూడా పార్లమెంట్ సరిగ్గా సాగలేదు. వాయిదా తీర్మానాలతో విపక్షాలు ఆందోళన చేస్తున్నారు.



స్పీకర్లు వాయిదాలు వేస్తున్నాయి. తాజాగా పార్లమెంట్ వ్యవహారాల పరిస్థితి ఇది. పార్లమెంట్‌ను నడిపించేందుకు రాజనీతిజ్ఞత అవసరం. మనం ఉన్నదే ప్రజల కోసం అన్న కోణంలో అధికార పక్షం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి..సమస్యలపై చర్చించడం ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వాలి. ఇలా నిరంకుశంగా వెళితే ఎంతటి వారికైనా ప్రజలు శిక్ష వేయక మానరు. మళ్లీ మాదే అధికారం అన్న అహంకార ధోరణి పనికిరాదు. పదేళ్లపాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ అదేరీతిలో ప్రవర్తించి ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయింది. బిజెపి కూడా ఇదే ధోరణితో సాగితే ప్రజలు కూడా చాపచుట్టినట్లు చుట్టి బంగాళాఖాతంలో విసరేస్తా రని గుర్తించాలి. చట్టసభల్లో ప్రజా సమస్యలను చర్చించేందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వాలి. వారు సమస్యలను ప్రస్తావిస్తే చర్చించాలి. చర్చల ద్వారా ప్రజల మనోగతాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే చట్టసభలకు విలువ ఉంటుంది. గతంలో ఎప్పుడూ చర్చలకు ప్రాధాన్యం ఉండేది. సమస్యలపై తక్షణ చర్చలు చేపట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలకు గౌరవం ఇనుమడించేలా అధికార విపక్షాలు కలిసి పనిచేయాలి. చట్టసభలను పాలకులే ఎక్కువగా గౌరవించాలి. ప్రజల సమస్య లపై చర్చించడం అలవాటు చేసుకోవాలి. ప్రజల సమస్యలపై చర్చించిన తరవాతనే విధాన నిర్ణయాలు తీసు కోవాలి. లేకుంటే ప్రజలు ఓ కంట కనిపెడుతుంటారని గుర్తించాలి. పార్లమెంటులో మంచి సంప్రదాయం నెలకొల్పేందుకు బిజెపి నేతలు ముందుకు రాకుంటే వారికి కూడా చరిత్రగుణ పాఠం చెప్పడం ఖాయం.

## పారిశుధ్య పనులకు పెద్దపీట

### సీజనల్ వ్యాధుల నివారణ ముఖ్యం

**విజయవాడ,జూలై28:** ప్రతి ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాలం వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. రాష్ట్రంలో గతంలో ప్రజలు డెంగీ, తదితర వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడేవారు. ప్రజల నిర్లక్ష్యం కారణంగా పట్టణ్నాల్లోపారిశుద్యం కరువయ్యింది. చెత్త అవతల పడేస్తే అయిపోతందన్న భవనలో ప్రజలు ఉన్నారు. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల అంటువ్యాధులు ప్రజలను తీవ్రంగా భయపెట్టాయి. వర్షాకాలంలో బురదతో పాటు, మంచినీట సమస్య ప్రజలను వెన్నాడుతోంది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం వేరే రకంగా కనిపిస్తోంది. పారిశుధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజలు పురపాలకసంస్థపై ధ్వజమెత్తుతున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుద్ధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ




తమ ఇళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి.ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్య వంతం చేసి, పారిశుద్ధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాల న్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుద్ధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించుకోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరో ధించ గలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్తాలను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికి నీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహిం చాలి. పారిశుద్యానికి ప్రథమ బాధ్యత తమదే అని గుర్తించాలి.

## నిండుకుండలా సాగర్ జలాశయం


నల్గొండ,జూలై28: ఎగువ నుంచి భారీగా వరద నీరు చేరుతుండటంతో సోమవారం నాగార్జున సాగర్ డ్యాం నిండుకుండను తలపిస్తుంది. శ్రీశైల ప్రాజెక్టు నుంచి 93,127 క్యూసెక్కుల వరద సాగర్‌కు వచ్చి చేరుతున్నది. ఇప్పటికే పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకోవడంతోపాటు- ఎగువ నుంచి పెద్ద ఎత్తున వరద వస్తుండటంతో క్రస్టు గేట్లను ఎత్తడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. మంగళవారం ప్రాజెక్టు రెండు గేట్లను ఎత్తే అవకాశం ఉన్నట్లు- తెలుస్తుంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 583.8 అడుగులుగా ఉంది. ప్రాజెక్టులో గరిష్ఠంగా 312.05 టీ-ఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు. ఇప్పుడు 293.97 టీ-ఎంసీల నీరు ఉన్నది. మరో 18 టీ-ఎంసీల నీరు వస్తే నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యానికి చేరుతుంది. ఇక శ్రీశైలం జలాశయానికి వరద కొనసాగుతున్నది. ప్రస్తుతం రెండు గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.



## ప్రపంచాన్ని వణికిస్తున్న హెపటైటిస్

### నేడు ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా

**న్యూఢిల్లీ,జూలై28:** పంచ కాలేయ వ్యాధి (హెపటైటిస్) దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించి ఈ రోజున సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయించింది. దీంతో ప్రతియేటా జూలై 28న ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవాన్ని జరుపుకొంటున్నాము. హెపటైటిస్ బీ వైరస్ను కనుగొన్న నోబెల్ గ్రహీత బరూచ్ శామ్యూల్ బ్లుంబర్గ్ కు గుర్తుగా ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజును ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కాలంలో ఉన్న పరిస్థితులు, ఆహారపు అలవాట్లు, జీవన విధానాలు, ఉద్యోగంలో ఒత్తిళ్లు, మానసిక ఒత్తిళ్లు, నిద్రలేనితనం తదితర కారణాలతో మనిషి ఎన్నో వ్యాధుల బారిన పడుతున్నాడు. ఇందులో హెపటైటిస్ వ్యాధి. ఇది చాలా ప్రమాదకరమైనది. ఇది శరీరంలోని కాలేయం (లివర్)పై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఏ,బి,సి,డి,ఇలు వెలుగు చూసిన ఈ వ్యాధిలో హెపటైటీస్ వ్యాధి చాలా ప్రమాదకరమైనదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి తీవ్రత సిర్రోలిక్ దశకు చేరుకుని ఏకంగా కాలేయం పూర్తిగా దెబ్బతింటుంది. ఈ దశలోకాలేయం మార్పిడి చేయాల్సి వస్తుంది. అందుకు వ్యాధి బారినపడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది..కాలేయ వ్యాధి ఎక్కువగా ఎవరికి వస్తుంది. ఈ వ్యాధి అధికంగా మద్యం సేవించే వారికి వస్తున్నట్లు తెలుస్తోంది. శరీరంలో చేరే మద్యాన్ని విసర్జించే క్రమంలో కాలేయం ఎక్కువగా శ్రమకు గురవుతుంది. కాలేయం సామర్థ్యానికి మించి మద్యం సేవించినట్లయితే కాలేయ మెల్లమెల్లగా దెబ్బతింటుంది. ఫలితంగా ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్ డిసీజ్, ఆల్కహాలిక్ హెపటైటీస్ ఆల్కహాలిక్ సిర్రోసిస్ వ్యాధులు దరిచేరుతాయి. ఆల్కహాలిక్ ఫ్యాటి లివర్ డిసీజ్‌లో కాలేయం కణాల్లో కొవ్వు పేరుకుపోతుంది. అలాగే కాలేయం పనితీరు సక్రమంగా ఉన్నా.. ఎంజైమ్ విడుదలలో హెచ్చు తగ్గులు చోటు చేసుకుంటాయి.ఈ పరిస్థితిని మద్యం



మానేసి సరిదిద్దుకోవాలి. అతిగా మద్యం సేవించే వారి కాలేయం వాపునకు గురై గట్టిగా తయారవుతుంది. దీనినే ఆల్కహాలిక్ హెపటైటీస్ అంటారు.ఈ వ్యాధితో కాలేయం పనితీరు క్రమంగా అదుపు తప్పుతుంది. వ్యాధి తీవ్రత పెరిగితే కాలేయం విఫలమవుతుంది. హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, వైరస్‌ల వల్ల కాలేయం కేన్సర్‌కు దారి తీసే అవకాశం ఎక్కువగా ఉంటుంది..లివర్ క్యాన్సర్ ముప్పుహెపటైటిస్ ఇన్‌ఫెక్షన్ లివర్ క్యాన్సర్‌కు కూడా దారి తీసే అవకాశం ఉంది. సాధారణ కాలేయ క్యాన్సర్‌ను హెపటో సెల్యూలార్ క్యాన్సర్ అని అంటారు. దీర్ఘకాలికంగా ఆల్కహాల్ తీసుకునే వారికి ఈ వ్యాధి ఏర్పడుతుంది. దీన్ని కడుపు పైభాగంలో నొప్పితో పాటు బరువు తగ్గడం వంటి లక్షణాలతో గుర్తించవచ్చు. పసిరికలు, నీళ్ల విరేచనాలు వంటి లక్షణాలు కూడా కనిపిస్తుంటాయి. ప్రాథమికంగా రక్తపరీక్ష (ఏఎఫ్‌బీ), అల్ట్రా సౌండ్ పరీక్షలతో గుర్తించవచ్చు. అవసరాన్ని బట్టి సీటీ స్కాన్, ఎండోస్కోపీ, బయాప్సీ పరీక్షలు చేయించాల్సి ఉంటుంది.'వన్ లైఫ్, వన్ లివర్'.ఈ సంవత్సరం 2023, ప్రపంచ హెపటైటిస్ డే థీమ్ ' వన్ లైఫ్, వన్ లివర్ '. వైరల్ హెపటైటిస్ నివారణ, రోగనిర్ధారణ మరియు చికిత్సను మెరుగుపరచడానికి అవసరమైన కొలతలను వేగవంతం చేయడానికి, తద్వారా కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా 2030 హెపటైటిస్ నిర్మూలన లక్ష్యాలను సాధించడానికి ప్రపంచవ్యాప్తంగా కృషి చేస్తున్నారు.

# గిల్ ప్రత్యర్థికి స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తే బాగుండేది



● బెన్ స్టోక్స్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సునీల్ గావస్కర్

మాంచెస్టర్ టెస్టు చివరి రోజున ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ వ్యవహరించిన తీరుపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలి టెస్ట్ తర్వాత స్టోక్స్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తిరిగి వారికే తగిలాయని గుర్తు చేశారు. ముందస్తు 'డ్రా' ఎత్తులు వేసిన బెన్‌స్టోక్స్‌కు గిల్ కొన్ని ప్రశ్నలు సంధించి ఉంటే బాగుండేదని భారత్ సారథికి సూచించారు. అంతేకాకుండా టెస్టు క్రికెట్ చరిత్రలో ఈ మ్యాచ్ నిలిచిపోతుందని, టీమ్‌ఇండియా పోరాటం అద్భుతమని కొనియాడారు'నాకు ఇది చాలా సంతృప్తి ఇచ్చిన మ్యాచ్. భారత జట్టు ఆడిన తీరుపై నేను చాలా గర్వపడుతున్నా. కేవలం నాలుగు వికెట్లను మాత్రమే ప్రత్యర్థికి ఇచ్చారు. మంచి పిచ్, ఫ్లాట్ పిచ్ ఏదైనా సరే తీవ్ర ఒత్తిడిలో ఉన్నప్పుడు ప్లేయర్ల ఆట ఆకట్టుకుంది. అయితే నేను ఇక్కడ నేను ఇంగ్లాండ్ జట్టును చాలా ప్రశ్నలు అడగాలని అనుకుంటున్నా. బర్మింగ్ హామ్‌లో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌కు భారత జట్టు 600o టార్గెట్‌ను ఇచ్చింది. ఆ సమయంలో టీమ్‌ఇండియా భయపడిందని అంటూ ఇంగ్లాండ్ నుంచి వ్యాఖ్యలు వినిపించాయి. అంతకుముందు లీడ్స్‌లో 370o లక్ష్యాన్ని కొట్టిన జోష్‌లో ఎంతైనా కొడతామని ఇంగ్లాండ్ ప్రగల్భాలు పలికింది. కానీ రెండో టెస్టులో మాత్రం 336 పరుగుల తేడాతో ఓడింది. మరి ఆ ధైర్యం ఏమైంది' అని గావస్కర్ వ్యాఖ్యానించాడు. అలాగే శుభ్‌మన్ గిల్ కూడా ప్రత్యర్థికి గట్టిగా బదులు ఇచ్చి ఉంటే బాగుండేదని సునీల్ గావస్కర్ అన్నారు. ఈ విషయంలో కాస్త కఠినంగా వ్యవహరించాలని, మ్యాచ్ ముగిసిన తర్వాత ప్రెస్ కాన్ఫరెన్స్‌కు వచ్చుంటే బాగుండేదని సూచించారు. అప్పుడు స్టోక్స్‌కు కొన్ని ప్రశ్నలు సంధించమని గిల్‌కు చెప్పేవాడినని అన్నారు. 'నువ్వు ఎందుకు 311 పరుగుల వరకూ ఆధిక్యం తీసుకెళ్లావు 240 పరుగుల లీడ్‌తో సరిపెట్టుకోవచ్చుగా కనీసం బెన్ స్టోక్స్ సెంచరీ తర్వాతనైనా డిక్లేర్డ్ చేయొచ్చుగా అప్పుడు మీ బౌలర్లకు అదనంగా మరో గంట సమయం ఇవ్వొచ్చుగా' అనే ప్రశ్నలు అడిగించేవాడిని అన్ని తెలిపారు. అయితే, గిల్ అలా అడుగుతాడని అనుకోలేదని, అతడు మరీ సున్నితంగా ఉండే వ్యక్తి అని చెప్పారు. కానీ, తాను మాత్రం కచ్చితంగా ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ప్రశ్నించేవాడినేని తెలిపారు. ఇప్పుడైనా ఇవే ప్రశ్నలు అడుగుతానని గావస్కర్ వ్యాఖ్యానించారు.

## ఫిడే మహిళల ప్రపంచకప్ విజేతగా

# దివ్య దేశ్‌ముఖ్

### ఫైనల్లో కోనేరు హంపి ఓటమి



ప్రపంచ మహిళల చెస్ చాంపియన్ గా దివ్య దేశ్ ముఖ్ విజయం సాధించారు. ట్రైబ్రేక్ కు దారి తీసిన ఫైనల్లో దివ్య .. కోనేరు హంపీని ఓడించారు. దివ్య దేశ్ ముఖ్ వయసు 19 ఏళ్లు మాత్రమే. చిన్న వయసులోనే ప్రపంచ కప్ టైటిల్ సాధించి రికార్డు సృష్టించారు. ఫైన్‌లో హంపి తీవ్రంగా పోరాడింది, కానీ దివ్య దేశ్‌ముఖ్ తన కొత్త తరహా ఆటతో హంపీని ఓడించింది. ఫైనల్‌లో గెలవడం ద్వారా దివ్య గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను డైరెక్ట్ గా సాధించేసినట్లయింది. గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను సాధించ డానికి, ఒక ఆటగాడు మూడు GM నార్మ్‌లను, 2500 రేటింగ్‌ను సాధించాలి. దివ్య ఫిడే మహిళల వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా డైరక్ట్ టైటిల్ సాధించారు.ఇది ఆమెను కొనేరు హంపీ, హరిక ద్రోణవల్లి, ఆర్. వైశాలి తర్వాత భారతదేశం నాల్గవ మహిళా గ్రాండ్‌మాస్టర్‌గా నిలిచేలా చేస్తుంది. ఫిడే నిబంధనల ప్రకారం మూడు నార్మ్‌లు , 2500 రేటింగ్ అవసరాన్ని దాటవేస్తుంది. దివ్య ఆక్రమణాత్మక , టాక్టికల్ చెస్ ఆడటంలో మంచి నైపుణ్యం సాధించారు. 19 సంవత్సరాల వయస్సులో, దివ్య తన ఆటలో అసాధారణమైన పరిపక్వతను ప్రదర్శిస్తున్నారని చెస్ ప్లేయర్లు ప్రశంసిస్తున్నారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ కు చెందిన దివ్యా దేశ్ ముఖ్ 2021లో భారతదేశం 21వ మహిళా గ్రాండ్‌మాస్టర్‌గా నిలిచారు. ఇంటర్నేషనల్ మాస్టర్ టైటిల్‌ను గతంలోనే పొందారు. 2025 ఫిడే మహిళల వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకోవడం ద్వారా ఆమె మొదటి గ్రాండ్‌మాస్టర్ నార్మ్‌ను సాధించింది. ఇప్పుడు టైటిల్ కూడా సాధించి తిరుగులేని భవిష్యత్ ఉందని నిరూపించింది. దివ్య దేశ్‌ముఖ్ అనేక అంతర్జాతీయ జాతీయ టోర్నమెంట్లలో అద్భుతమైన ప్రతిభ చూపింది. జూన్ 2024లో, దివ్య 18 సంవత్సరాల వయస్సులో వరల్డ్ జూనియర్ గర్ల్స్ టైటిల్‌ను గెలుచుకుంది, కొనేరు హంపీ (2001), హరిక ద్రోణవల్లి (2008), సౌమ్య స్వామినాథన్ (2009) తర్వాత ఈ టైటిల్ గెలిచిన నాల్గవ భారతీయ చెస్ ప్లేయర్ గా నిలిచారు. కోనేరు హంపితో పోలిస్తే దివ్య దేశ్‌ముఖ్ పెద్దగా అనుభవం లేని క్రీడాకారిణి. నాగపుర్‌కు చెందిన దివ్య, సీనియర్ విభాగంలో ఆడిన టోర్నీలు కూడా తక్కువగానే ఉన్నాయి. ఈ టోర్నీ ఫైనల్స్ ముందు వరకు గ్రాండ్‌మాస్టర్ హోదా కూడా అందుకోలేదు. 2021లో ఇంటర్నేషనల్ మాస్టర్ హోదాను పొందింది దివ్య. ఆ తర్వాత 2023లో ఆసియా ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచింది. ఒలింపియాడ్‌లో మూడు పసిడి పతకాలు కూడా దివ్య ఖాతాలో ఉన్నాయి. గతేడాది తొలిసారి 2500 ఎలో రేటింగ్‌ను అందు కుంది. దూకుడైన ఆటతో గ్రాండ్‌మాస్టర్లను కంగుతినిపిస్తోంది. తాజాగా ప్రపంచకప్‌లో తనకన్నా మెరుగైన రేటింగ్ ఉన్న ద్రోణవల్లి హారిక (క్వార్టర్‌ఫైనల్), జు జినర్ (ప్రిక్వార్టర్స్)పై నెగ్గడమే ఇందుకు ఉదాహరణ. సెమీస్‌లో మాజీ ప్రపంచ ఛాంపి యన్ జాగ్‌యిపై గెలవడం ఆమెను మరో మెట్టు ఎక్కించింది. ఇక మహిళల ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన దివ్య దేశ్‌ముఖ్‌ను విశ్వనాథన్ ఆనంద్ అభినందిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇది ఉక్కంఠ భరితమైన పోరుని, కోనేరు హంపి కూడా మంచి ఆటతీరు పోరాటస్ఫూర్తిని కనబర్చారని తెలిపారు. భారత చదరంగానికి ఇది సంబరాలను తెచ్చిన విజయం ఇది అంటూ రాసుకొచ్చారు.

# మాంచెస్టర్ టెస్టులో అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన టీమిండియా




భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య మాంచెస్టర్ లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో ఉత్కంఠభరితంగా సాగిన నాలుగో టెస్ట్ మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఈ మ్యాచ్‌లో రెండు రోజుల ముందు భారత జట్టు ఓటమి ఖాయమనిపించింది. సిరీస్ 3-1 అవుతుందని మ్యాచ్ చేజారిపోతున్నట్లు కనిపించింది. కానీ భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ఓపెనర్ బ్యాట్స్‌మెన్ కెఎల్ రాహుల్, ఆల్ రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. అంతా అనుకున్నట్లుగానే చాలా కాలం కిందటి నాటింగ్ హాట్ టెస్టు స్ఫూర్తిని మళ్లీ ప్రదర్శించారు. దాంతో ఓడిపోయే మ్యాచ్‌ను టీమ్ ఇండియా డ్రాగా ముగించింది. నాలుగో టెస్టులో భారత్ ఓటమి గండం గట్టెక్కి సగర్వంగా నిలిచిందంటే ఆ నలుగురే కారణం. టాస్ గెలిచిన ఇంగ్లాండ్ మొదట బౌలింగ్ ఎంచుకుంది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్, రిషబ్ పంత్ అర్ధ సెంచరీలతో 358 పరుగులకు ఆలౌటైంది. మొదటి ఇన్నింగ్స్‌లో కెఎల్ రాహుల్ కూడా 46 పరుగులు సాధించాడు. లోయర్ ఆర్డర్ కాస్త పోరాడటంతో భారత్ 300 స్కోర్ చేయగలిగింది.ఓపెనింగ్ బ్యాటర్లు బెన్ డకెట్ 94 పరుగులు, జాక్ క్రాలీ 84 పరుగులు చేయడంతో ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు చేసింది. ఆ తర్వాత జో రూట్ 150 పరుగులు, కెప్టెన్ బెన్ స్టోక్స్ 141 పరుగులతో శతకాలు చేయడంతో ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ అవసరమా అనే స్థితికి చేరుకుంది. ఇంగ్లాండ్ మూడో రోజు, నాలుగోరోజు ఆటలో 669 పరుగులకు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్ లో ఏకంగా 311 పరుగుల ఆధిక్యాన్ని ఇంగ్లాండ్ సాధించింది.నాలుగో రోజు ఆటలో భారత్ ఓడిపోవడం ఖాయమని అంతా అనుకున్నారు. టీమిండియా ఒక్క పరుగు కూడా చేయకుండానే రెండు వికెట్లు కోల్పోయింది. యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్ ఖాతా తెరవకుండానే క్రిస్ వోక్స్ బౌలింగ్ లో పెవిలియన్ చేరారు. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్ అవుట్ కావడంతో భారత్ 311 పరుగుల స్కోరు చేస్తుందా అనిపించింది. ఒకవేళ ఈ స్కోర్ చేసినా రెండో ఇన్నింగ్స్ లో ఇంగ్లాండ్ చేయడానికి స్కోరు కూడా లేదు. జైస్వాల్, సాయి సుదర్శన్ అవుటయ్యాక కెప్టెన్ శుభ్‌మన్ గిల్, కెఎల్ రాహుల్ మరో వికెట్ పడకుండా అడ్డ గోడలా నిలబడ్డారు. మరోవైపు పరుగులు చేస్తూ ఇన్నింగ్స్ నిలబెట్టారు. నాల్గవ రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ ఆధిక్యం కేవలం 137 పరుగులకు పరిమితం చేశారు. ఇంగ్లండ్ గెలవాలంటే చివరి రోజు 8 వికెట్లు తీయాలి. వాస్తవానికి అది పెద్ద విషయం కాదు. కానీ గిల్ సెంచరీ, రాహుల్ 90 స్కోరుతో భారత్ కొంచెం పటిష్టంగా కనిపించింది. అదే ఊపుతో వికెట్లు ఇవ్వకుండా మ్యాచ్ ను డ్రా చేసే దిశగా బ్యాటింగ్ చేశారు. .మ్యాచ్ ఐదవ రోజున కెఎల్ రాహుల్ 90 పరుగులకు అవుట్ అయ్యాడు. తర్వాత సెంచరీ హీరో గిల్ 103 పరుగుల వద్ద ఔటయ్యాడు. గాయంతో ఉన్న పంత్ బదులుగా వాషింగ్టన్ సుందర్ క్రీజులోకి వచ్చాడు. రవీంద్ర జడేజా, సుందర్ ఏమాత్రం తడబాటుకు లోనుకాకుండా తీవ్ర ఒత్తిడిలో బ్యాటింగ్ కొనసాగించారు. రవీంద్ర జడేజా 107 పరుగులు, సుందర్ 101 పరుగులతో నాటౌట్ గా నిలిచారు. ఇంగ్లాండ్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొని ఓడిపోయే మ్యాచ్ డ్రా చేశారు. మూడో టెస్టులో విజయానికి చేరువైన సమయంలో భారత్ ఆలౌటైంది. ఈసారి అలాంటి తప్పిదాలు చేయకుండా వికెట్లు కాపాడుకుంటూ పరుగులు సాధించారు. వీరి సెంచరీలు అడ్డుకునేందుకు చివర్లో బెన్ స్టోక్స్ షేక్ హ్యాండ్ ఇచ్చినా డ్రా చేసుకోవడానికి జడేజా, సుందర్ నిరాకరించారు. స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసి టెస్టు మ్యాచ్ ను వీక్షించేలా చేశారు.

# పంత్‌ను ఎంత ప్రశంసించినా తక్కువే...

### టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్

ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌ను డ్రా చేసుకోవడంపై టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్ సంతోషం వ్యక్తం చేశాడు. భారత జట్టు అద్వితీయమైన పోరాటంతోనే ఇది సాధ్యమైందని కొనియాడాడు. గాయంతో బ్యాటింగ్ చేసిన రిషభ్ పంత్‌ను ఎంత పొగిడినా తక్కువేనన్నాడు. ఆదివారం ముగిసిన ఈ మ్యాచ్‌లో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ అజేయ శతకాలతో చెలరేగి టీమిండియాను గట్టెక్కించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న గౌతం గంభీర్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. తమ ఆటగాళ్ల సెంచరీల ముందు డ్రా కోసం ప్రయత్నించిన బెన్ స్టోక్స్ తీరును తప్పుబట్టాడు. 'ఈ మ్యాచ్‌ను డ్రా చేసుకోవడం గర్వంగా ఉంది. చాలా మంది మా జట్టును తక్కువ అంచనా వేసారు. కానీ మా ఆటగాళ్లు అద్భుతమైన పోరాటంతో ఓటమి నుంచి గట్టెక్కించారు. దేశం కోసం మా ఆటగాళ్లు పోరాడుతారు. శుభ్‌మన్ గిల్ ప్రతిభపై ఎలాంటి సందేహం అవసరం లేదు. క్రికెట్ గురించి తెలియని వారికే అతనిపై సందేహాలు ఉంటాయి. శుభ్‌మన్ గిల్‌కు కెప్టెన్సీ ఏ మాత్రం భారం కాదు. రిషభ్ పంత్ కాలికి గాయమవ్వడంతో ఆఖరి టెస్ట్‌కు దూరమయ్యాడు. విరిగిన కాలుతో బ్యాటింగ్ చేసిన రిషభ్ పంత్‌ను ఎంత ప్రశంసించినా తక్కువే. అతని పోరాటం రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తుంది.'అని గంభీర్ తెలిపాడు.ఈ మ్యాచ్‌ను ముందుగానే డ్రా చేయాలని బెన్ స్టోక్స్ కోరడాన్ని గంభీర్ తప్పుబట్టాడు. ఇది సరైన చర్య కాదని, ఇంగ్లండ్ ఆటగాళ్లు కూడా సెంచరీలకు చేరువగా ఉంటే స్టోక్స్ డ్రాకు అంగీకరించేవాడా అని ప్రశ్నించాడు. 'జడేజా, వాషింగ్టన్ సుందర్ అద్భుత బ్యాటింగ్‌తో సెంచరీలకు చేరువైనప్పుడు డ్రాకు ఎలా అంగీకరిస్తాం. బెన్ స్టోక్స్ అలా ఎలా అడుగుతాడు ఇంగ్లండ్ ఆటగాళ్లే ఇలా సెంచరీకి చేరువగా ఉన్నప్పుడు అతను ఇలానే డ్రాకు ఒప్పుకునేవాడా జడేజా, సుందర్ సెంచరీలు చేసుకోవడానికి పూర్తి అర్హులు. మేం ఎవర్నీ సంతోషపెట్టడానికి ఆడటం లేదు. జట్టు గెలుపు కోసం మాత్రమే ఆడుతున్నాం.'అని గంభీర్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. బుమ్రా ఫిట్‌నెస్ గురించి ప్రత్యేకంగా మాట్లా డకపోయినప్పటికీ.. జట్టులోని పేసర్లంతా ఫిట్‌గానే ఉన్నారని గంభీర్ స్పష్టం చేశాడు. ఆఖరి టెస్ట్‌లో విజయం సాధించి సిరీస్‌ను 2-2తో సమం చేయడమే తమ లక్ష్యమని చెప్పాడు.




# సెహ్వాగ్‌ను అధిగమించి కేఎల్ రాహుల్ కొత్త రికార్డు

భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ నాల్గవ టెస్ట్ మ్యాచ్ డ్రాగా ముగిసింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ తరఫున శుభ్‌మన్ గిల్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా సెంచరీలతో మెరిశారు. అయితే, కేఎల్ రాహుల్ మాత్రం నర్వస్ 90స్ కు బలయ్యాడు. దాదాపు 8 ఏళ్ల తర్వాత రాహుల్ టెస్ట్ క్రికెట్‌లో 90 పరుగుల వద్ద ఔటవడం ఇదే తొలిసారి. అయినప్పటికీ, ఈ ఇన్నింగ్స్‌లో అతను చాలా రికార్డులను తన పేరు మీద రాసుకున్నాడు.క్రికెట్‌లో 'నర్వస్ 90స్' అంటే, ఒక బ్యాట్స్‌మెన్ 90 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసి, సెంచరీకి చేరువలో ఔటవడాన్ని సూచిస్తుంది. ఆదివారం ఇంగ్లాండ్‌తో జరిగిన నాలుగో టెస్ట్ ఐదవ రోజున, రాహుల్ 90 పరుగుల వద్ద బెన్ స్టోక్స్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా ఔటయ్యాడు. దీనికి ముందు అతను 8 ఏళ్ల క్రితం 90 పరుగుల వద్ద ఔటయ్యాడు. 2017 మార్చిలో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో ఇది జరిగింది.ఆదివారం కేఎల్ రాహుల్ ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో తన మూడో సెంచరీని కోల్పోయాడు. అతను మొదటి టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో, మూడో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించాడు. ఇప్పటివరకు ఆడిన 4 మ్యాచ్‌లలో అతను 511 పరుగులు చేశాడు. కేఎల్ రాహుల్ టెస్ట్ సిరీస్‌లో 500 కంటే ఎక్కువ పరుగులు చేయడం తన కెరీర్‌లో ఇదే మొదటిసారి.కేఎల్ రాహుల్ సేనా దేశాలైన దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలో ఓపెనర్‌గా అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో వీరేంద్ర సెహ్వాగ్‌ను అధిగమించాడు. రాహుల్ ఇప్పుడు ఈ దేశాలలో ఆడిన 48 ఇన్నింగ్స్‌లలో 1782 పరుగులు చేశాడు. ఈ సమయంలో రాహుల్ 6 సెంచరీలు, 6 హాఫ్ సెంచరీలు సాధించాడు. సెహ్వాగ్ సేనా దేశాలలో 1574 పరుగులు చేశాడు.శుభ్‌మన్ గిల్‌తో కలిసి కేఎల్ రాహుల్ మూడో వికెట్‌కు 188 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ క్రమంలో వారు 417 బంతులు ఎదుర్కొన్నారు. ఇంగ్లాండ్‌లో ఒక భాగస్వామ్యంలో అత్యధిక బంతులు ఎదుర్కొన్న రికార్డు ఇది. ఇంతకు ముందు ఈ రికార్డు రాహుల్ ద్రవిడ్, సంజయ్ మంజ్రేకర్‌ల పేరు మీద ఉంది. వారు 2002లో లీడ్స్ టెస్ట్‌లో 405 బంతులు ఎదుర్కొని 170 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు.ఇది కాకుండా శుభ్‌మన్ గిల్, రాహుల్ కలిసి మరో కొత్త రికార్డును సృష్టించారు. ఈ సిరీస్‌లో ఇద్దరూ 500 కంటే ఎక్కువ పరుగులు చేశారు. ఒక టెస్ట్ సిరీస్‌లో భారత్ తరఫున ఇద్దరు బ్యాట్స్‌మెన్‌లు 500 కంటే ఎక్కువ పరుగులు చేయడం ఇది రెండోసారి. దీనికి ముందు 54 ఏళ్ల క్రితం సునీల్ గవాస్కర్(774 పరుగులు), దిలీప్ సర్దేశాయ్(642 పరుగులు) వెస్టిండీస్‌తో జరిగిన సిరీస్‌లో ఈ ఘనత సాధించారు.



# మహిళా అభిమాని ఇచ్చిన

## రూ. 72 కోట్ల ఆస్తిని తిరిగిచ్చిన సంజయ్ దత్!

బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ తన అభిమాని ఒకరు ఇచ్చిన రూ. 72 కోట్ల ఆస్తిని తిరిగి ఇచ్చేశారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. తనకు గతంలో ఒక అభిమాని ఇచ్చిన పదుల కోట్ల ఆస్తిని వారి కుటుంబానికి తిరిగి ఇచ్చానని ఆయన ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. ఇది ఏడేళ్ల క్రితం జరిగింది. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోన్న నిషా పటేల్ అనే అభిమాని అప్పట్లో తన ఎస్టేట్ మొత్తాన్ని సంజయ్ దత్ పేరు మీద రాశారు. ఆమె మరణించిన తర్వాత తన సంపద సంజయ్ దత్‌కు దక్కేలా వీలునామా రాశారు. సంజయ్ దత్‌కు అందేలా చూడాలని బ్యాంకులకు కూడా ఆమె సూచించినట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయంపై సంజయ్ దత్ మాట్లాడుతూ, ఆ ఆస్తిని ఆమె కుటుంబ సభ్యులకే ఇచ్చేశానని ఇంటర్వ్యూలో చెప్పారు.



# అమెజాన్‌లో 8నుంచి అరేబియా కడలి స్ట్రీమింగ్



సత్యదేవ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సిరీస్ 'అరేబియా కడలి' ఓటిటి వేదికగా విడుదలవుతోంది. సూర్యకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీకి స్టార్ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దీనికి రైటర్‌గా పని చేయడంతో పాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరించారు. దీంతో ఈ సిరీస్‌పై ఆసక్తి నెలకొంది. అమెజాన్‌లో ఆగస్టు 8 నుంచి అందుబాటులోకి రానున్నట్లు- తెలిపింది. తెలుగు, తమిళ్, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లోనూ ఇది అందుబాటులోకి రానున్నట్లు- అమెజాన్ ప్రైమ్ తెలిపింది. 'కాలానికి అందరూ సమానమే. అందరూ ఒడుదొడుకులను ఎదుర్కోవాల్సిందే' అంటూ పోస్టర్‌ను పంచుకుంది. రెండు గ్రామాలకు చెందిన కొందరు మత్స్యకారులు అనుకోకుండా బార్డర్ క్రాస్ చేస్తారు. దీంతో వాళ్లను విదేశీ జైల్లో బంధిస్తారు. అక్కడినుంచి వాళ్లు ఎలా బయటకు వచ్చారనే కథాంశంతో ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఇది రూపొందింది. 2024లోనే దీని చిత్రీకరణ ప్రారంభించారు. అయితే ఇటీవల ఇదే కథాంశంతో కొన్ని చిత్రాలు రూపొందినప్పటికీ ఈ కథ ఒరిజినల్ అని సంస్థ పేర్కొంది. ఇందులో సత్యదేవ్ సరసన ఆనంది నటించారు.




# వినాయక చవితికి 'పెద్ది' నుంచి ఫస్ట్ సాంగ్..?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'పెద్ది'. ఈ సినిమాను స్పోర్ట్స్ డ్రామాగా రూపొందిస్తున్నారు. క్రికెట్, కబడ్డీ, కుస్తీ వంటి స్థానిక ఆటల నేపథ్యంలో సినిమా ఉంటుందని తెలుస్తోంది. ఈ మూవీలో చెర్రీ 'ఆట కూలీ' పాత్రలో కనిపించనున్నట్టు సమాచారం. ఇక, ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. చరణ్ మాసీవ్ గెటప్ కూడా సరికొత్తగా ఉండటం సినిమాపై ఆసక్తిని పెంచింది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న'పెద్ది' నుంచి త్వరలోనే ఫస్ట్ విడుదల కానుందని సమాచారం. వినాయక చవితి సందర్భంగా వచ్చే నెల 25న ఫస్ట్ సాంగ్ రిలీజ్‌కు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఫస్ట్ షాట్ పేరుతో విడుదలైన మూవీ గ్లింప్స్ 'పెద్ది'పై అంచనాలు పీక్స్‌కి తీసుకెళ్లింది. ఇప్పుడు ఏఆర్ రెహమాన్ సంగీత సారథ్యంలో రూపొందుతున్న పాటలు పూనకాలు తెప్పించడం ఖాయమని అభిమానులు ధీమాగా ఉన్నారు. కాగా, ఈ మూవీలో చరణ్ సరసన హీరోయిన్‌గా బాలీవుడ్ ముద్దుగుమ్మ జాన్వీ కపూర్ నటిస్తుండగా.. వచ్చే ఏడాది రామ్‌చరణ్ బర్త్‌డే సందర్భంగా మార్చి 26న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఈ అందం వయసు లెక్కించడం అసాధ్యం




ఒకప్పుడు హీరోయిన్స్ మూడు పదుల వయసు దాటిన తర్వాత పెద్దగా కనిపించే వారు కాదు, నాలుగు పదుల వయసులో ఆంటీ పాత్రలు, అయిదు పదుల వయసులో అమ్మమ్మ పాత్రలు పోషించిన సందర్భాలు చాలానే ఉన్నాయి. కానీ ఈతరం హీరోయిన్స్ అలా కాదు. ప్రస్తుతం ఉన్న సీనియర్ స్టార్స్ హీరోయిన్స్ లో చాలా మంది అయిదు పదుల వయసులో ఉన్నప్పటికీ ఇండస్ట్రీలో బిజీగా హీరోయిన్ వేశాలు వేస్తున్నారు. హీరోయిన్ కాకున్నా కనీసం క్యారెక్టర్ ఆర్టిస్టుగా అయినా మంచి ఆఫర్లు దక్కించుకుంటున్నారు. సోషల్ మీడియాలో చాలా మంది సీనియర్ హీరోయిన్స్ అందం గురించి చర్చ జరుగుతూ ఉంటుంది. అందులో ప్రధానంగా టబు పేరు ఉంటుంది అనడంలో సందేహం లేదు. సీనియర్ హీరోయిన్ టబు అయిదు పదుల వయసులో పడి మూడు ఏళ్లు అవుతుంది. అయినా కూడా టబు ఫోటో షూట్స్ లో మూడు పదుల వయసు హీరోయిన్ మాదిరిగానే ఉంటుంది. ఈమె అందం ఏమాత్రం తగ్గడం లేదు అంటూ ప్రతి ఫోటోకు నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. టబు గురించి పెద్దగా తెలియని వారు, ఆమె పాత సినిమాలు చూడని వారిని ఆమె ఫోటోలు చూపించి వయసు ఎంత అంటే ఠక్కున చెప్పడం కష్టమే. ఎక్కువ శాతం మంది ముప్పై నుంచి నలబై మధ్య వయసు ఉంటుందేమో అని అంటారు. ఎక్కువ శాతం మంది మూడు పదుల వయసు లోపు ఉండే అవకాశం ఉందని అంటారు. అంతే కానీ ఈమె అయిదు పదుల వయసు అని ఏ ఒక్కరూ ఖచ్చితంగా అనరు అనడంలో సందేహం లేదు. తాజాగా మరోసారి టబు సోషల్ మీడియాలో షేర్ చేసిన చీర కట్టు ఫోటోలు వైరల్ అవుతున్నాయి. టబు ఎంత అందంగా ఉంటుందో ఈ ఫోటోలు మరోసారి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తాయి అనడంలో సందేహం లేదు.

# ఇళయారాజాకు సుప్రీంలో చుక్కెదురు



దిగ్గజ సంగీత దర్శకుడు ఇళయరాజాకు సుప్రీంకోర్టులో నిరాశ ఎదురైంది. తనకు చెందిన 500కు పైగా పాటల కాపీరైట్ వివాదాన్ని బాంబే హైకోర్టు నుంచి మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేయాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ కేసును విచారించిన ధర్మాసనంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్‌తో పాటు జస్టిస్ వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్.వి. అంజరియా ఉన్నారు. విచారణ అనంతరం వారు పిటిషన్‌లో ప్రస్తావించిన కారణాలు సరిపోవని తేల్చారు. ఇళయరాజా పేరుతో బాణీలు వెలువడిన అనేక సినిమాల మ్యూజిక్ హక్కులపై గత కొన్ని సంవత్సరాలుగా వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఆయన ఈ వివాదాన్ని తన సొంత రాష్ట్రమైన తమిళనాడులో పరిష్కరించుకోవాలని భావించి మద్రాస్ హైకోర్టుకు కేసును బదిలీ చేయాలంటూ కోరారు. అయితే, సుప్రీంకోర్టు మాత్రం ఈ అభ్యర్థనను అంగీకరించలేదు. దీంతో ఇళయరాజా అభిమానుల్లో ఈ నిర్ణయం నిరాశను కలిగించినప్పటికీ, ఆయన తుది న్యాయపోరాటం ఎలా మలుపుతీసుకుంటుందో చూడాల్సి ఉంది.

# దేశంలో పనికిమాలిన వాళ్లు ఎక్కువైపోయారు.. రకుల్ ప్రీత్ సింగ్



సోషల్ మీడియాలో నెగెటివ్ కామెంట్లు చేసే వారిపై నటి రకుల్ ప్రీత్ సింగ్ తీవ్రంగా మండిపడ్డారు. దేశంలో పనికిమాలిన వాళ్లు ఎక్కువైపోయారని, ఇతరులను బాధపెట్టడం తప్ప వారికి పనేమీ లేదని విమర్శించారు. 'పనీపాట లేకపోవడం, ఫ్రీ డేటా కారణంగా కొంతమంది సోషల్ మీడియాలో నెగెటివిటీని వ్యాపింపజేస్తున్నారు. ఇతరులపై కామెంట్లు పెడుతూ సంతోషిస్తున్నారు. సెలెబ్రెటీల వ్యక్తిగత జీవితాలపై దుష్ప్రచారం చేయడం, వారిని వ్యక్తిగతంగా బాధపెట్టడమే కొందరు పనిగా పెట్టుకున్నారు. వారికి ఇంతకంటే వేరే పనేమీ లేకుండా పోయింది. మన దేశంలో పనికిమాలిన వాళ్ళు ఎక్కువయ్యారు' అంటూ రకుల్ ప్రీత్ సింగ్ తాజాగా పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఈ కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారగా నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. కొంతమంది రకుల్ కు మద్దతుగా కామెంట్లు పెడుతుండగా మరికొందరు మాత్రం విమర్శిస్తున్నారు. కాగా, టాలీవుడ్ లో ఎన్నో హిట్ సినిమాల్లో నటించి తెలుగు ప్రేక్షకులను మెప్పించిన రకుల్ ప్రీత్ సింగ్ వివాహబంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. పెళ్లి తర్వాత సినిమాలు తగ్గించింది. ఇటీవల రకుల్ నటించిన 'మేరే హస్బెండ్ కి బివి' చిత్రం విడుదలైంది. ఈ సందర్భంగా రకుల్ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ పలు అంశాలపై తన అభిప్రాయాలను పంచుకుంటోంది.

# విఎఫెక్స్ పనుల్లో విశ్వంభర

## సెప్టెంబర్‌కు విడుదల అనుమానమే?




మెగాస్టార్ చిరంజీవి హీరోగా యంగ్ దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్న సోషియో ఫాంటాషి సినిమా 'విశ్వంభర'. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ- త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. వంశి ప్రమోద్ భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. అనుకోని కారణాల వలన షూటింగ్ డిలే అవుతూ వస్తున్న ఈ సినిమా స్పెషల్ సాంగ్ షూటింగ్ ను ఇటీవల ఫినిష్ చేసారు. మౌని రేయ్ చిరు సరసన స్టెప్పులేస్తోంది. దాంతో షూటింగ్ మొత్తం పూర్తిఅయింది. ఎప్పుడో విడుదల కావాల్సిన విశ్వంభర విఎఫెక్స్ వర్క్ కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. విశ్వంభర రిలీజ్ కు వచ్చిన నెగిటివ్ కామెంట్స్ ను దృష్టిలో పెట్టుకుని రీ వర్క్ చేస్తున్నారు. దాదాపు రూ. 75 కోట్లు- విఎఫెక్స్ కోసం ఖర్చు పెడుతోంది. ఇదిలా ఉండగా విఎఫెక్స్ వర్క్ ఆగస్టు చివరి నాటికి ఫినిష్ అవుతుందని సెప్టెంబర్ 25 న విశ్వంభర రిలీజ్ అని టాలీవుడ్ లో వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ ఇప్పటికే అదే డేట్ కు బాలయ్య -బోయపాటిల అఖండ 2, పవర్ స్టార్ క్షప్ రెడీ గా ఉన్నాయి. దాంతో ఆ రెండు సినిమాలతో పోటీ- ఎందుకు అందుకున్నారో ఏమో విశ్వంభరను మరోసారి వాయిదా వేసేందుకు రెడీ అయ్యారు. విశ్వంభర సెప్టెంబర్ రేస్ నుండి తప్పుకుని డిసెంబరుకు వెళ్తోంది. రాజాసాబ్ సంక్రాంతికి వెళ్లే అవకాశం ఉంది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656